నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం
శ్రీ సత్యసాయి
గురువారం, 19 జూన్ 2025
పేజీలు 13





# పేరుకే ఆసుపత్రి.. వైద్యులంతా అద్దెకే



## పైన పటారం లోన లొటారం

పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా అనంతలో అమరావతి ఆసుపత్రి వైద్యుల ప్రతిభ ఆర్థో సర్జరికీ వెళ్తే.. కార్డియాలజీకి వెళ్లేలా చేశారు. చావు చివరి అంచుల దాకా వెళ్ళిన జర్నలిస్ట్ సుదర్శన్ రెడ్డి 30 లక్షలు ఖర్చుపెట్టి ఆపరేషన్లు చేయించుకున్నప్పటికీ ఫలితం శూన్యం. మోసం చేసిన అమరావతి ఆస్పత్రిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని జిల్లా ఎస్పీ జగదీష్ హామీ బాధితుడి పక్షాన నిలిచిన జర్నలిస్టులు సమాజం కోసం పనిచేస్తున్న జర్నలిస్టుకి అన్యాయం జరగడంపై తీవ్ర ఆవేదన



ప్రథమ చికిత్స కూడా చేయలేని సిబ్బంది..

ఓ బాధితుడికి ప్రత్యక్ష నరకం చూపించిన అమరావతి ఆసుపత్రి

03

## చైర్మన్ స్థానం కైవసం కోసం దేశం నేతల ప్రయత్నాలు...

మిగతా 4లో

# విద్యావ్యవస్థలో ప్రైవేట్ కార్పొరేట్ దోపిడి!



- పాఠశాలల్లోనే సామాగ్రి వ్యాపారం
- చోద్యం చూస్తున్న మండల విద్యాధికారి
- నిబంధనలు గాలికి.. దృష్టి సారించని విద్యార్థి సంఘాలు

2 లో

శింగనమల నియోజకవర్గం నార్పల మండల కేంద్రంలో విద్యా వ్యవస్థ నిబంధనలను ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు నిలువునా పాతేస్తున్నాయి. మండల విద్యాధికారి సరైన పర్యవేక్షణ లేని కారణంగా మండలంలోని పలు ప్రైవేట్, కార్పొరేట్ విద్య సంస్థలు వారి వారి పాఠశాలల ప్రాంగణంలోనే పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, యూనిఫార్మ్, ఇలా ఒక్కటేంటి ప్రతీదీ విద్యకు సంబంధించిన విద్యాసామాగ్రిని బహిరంగ అమ్మకాలు పెట్టారు. ఇప్పటికే వేలాది రూపాయల ఫీజులు, డొనేషన్లు వసూలు చేస్తున్న సంస్థలు, విద్యా సామాగ్రి అమ్మకాల్లోనూ వారు నిర్ణయించిందే ధర అన్నట్లుగా విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ముక్కు పిండి మరి వసూళ్లకు పాల్పడుతున్నారు.

శింగనమల, మేజర్ న్యూస్

నేటి దినపత్రిక సూర్య
19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిజాలను నిర్భయంగా రాస్తూ,
ప్రజాసమస్యల పరిష్కారానికి చొరవ చూపుతూ
దినదిన అభివృద్ధి చెందుతున్న నేటి దిన పత్రిక సూర్యకు..
అలాగే యాజమాన్యానికి,పాత్రికేయులకు,పాఠకులకు
కదిరి నియోజక వర్గ ప్రజలకు
వార్షికోత్సవ శుభాకాంక్షలు






## నూతన హాస్టల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ



శింగనమల, మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన కేజీబీవీ టైప్ 4 హాస్టల్ ను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మంత్రి నారా లోకేష్ విద్యకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నారని తెలియజేశారు.గత ప్రభుత్వం విద్యను ఆటకెక్కించిందని ఆమె తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో విద్య,వైద్యంనకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత కల్పిస్తోందని తెలియజేశారు.నూతన హాస్టల్ ను బాలికలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

**విద్యాకానుక కిట్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే...**

శింగనమల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకి శింగన మల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యంలో విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. విద్యార్థులందరూ బాగా చదువుకొని ఉన్నతమైన స్థానాల కు వెళ్లాలని తెలియజేశారు. పాఠశాలలు ప్రారంభ రోజులలోనే విద్యార్థుల కు పుస్తకాలు, బ్యాగులు, డ్రస్సులు అన్నిటిని అందించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, జెడ్పిహెచ్ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనధికార లేఔట్లపై అహుడ చర్యలు

### చైర్మన్ టి సి వరుణ్, వైస్ చైర్మన్ సూచనలతో రాళ్లు తొలగించిన ప్లానింగ్ అధికారులు



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అహుడ పరిధిలో అనుమతులు లేకుండా వేసే అనధికార లేఔట్ల విషయంలో ఉపేక్షించబోమని అహుడా చైర్మన్ టిసి వరుణ్, వైస్ చైర్మన్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ స్పష్టం చేశారు. వారి సూచనల మేరకు బుధవారం అహుడ ప్లానింగ్ ఆఫీసర్ ఇషాక్, జూనియర్ ప్లానింగ్ ఆఫీసర్ హరీష్ చౌదరి లు నారాయణపురం, నర్సనాయునికుంట, కక్కలపల్లి, సోమలదొడ్డి పంచా య తీలలో పర్యటించారు. ఆయా పంచాయతీ కార్యదర్శులతో కలిసి అనధికారికంగా వేసిన లేఅవుట్ల లో రాళ్లను పంచాయతీ కార్యదర్శుల సహకారంతో తొలగించారు. తక్షణమే ఆయా లేఔట్ల యజమానులు అహుడ అనుమతులు తీసుకొనని పక్షంలో తదుపరి చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు.

## తెలుగు తమ్ముడు ముజ్జుని సన్మానించిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



కనేకల్లు, మేజర్ న్యూ స్ : రాయదుర్గం నియోజకవర్గంలో జరిగిన క్రికెట్ పోటీల ను సమర్థవంతంగా అమలు పరిచి విజయవంతంగా జరుపుకోవడానికి కారకులైన తెలుగు యువత షేక్ ముజ్జును రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు కాలువ శ్రీనివాసులు మరియు కాలువ భరత్ సేవా కప్పి ఘనంగా సన్మానించారు. రాయదుర్గం నియోజకవర్గం కనేకల్ మండలం కేసీఎల్ -2 కాల్వ శ్రీనివాసులు తనయుడు యువ నాయకుడు కాల్వ భరత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ టోర్నమెంట్ సక్సెస్ కావడంతో టోర్నమెంట్ నిర్వహించిన మేనేజ్మెంట్ కనేకల్ షేక్ ముజ్జు తెలుగు అధ్యక్షులు ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు మరియు యువ నాయకుడు కాల్వ భరత్ రాయదుర్గంలో సన్మానించారు. ఈ సందర్భంగా కనేకల్ నందు షేక్ ముజ్జును పలువురు నాయకులు అభినందించారు.

## విద్యావ్యవస్థలో ప్రైవేట్ కార్పొరేట్ దోపిడీ!

▸▸ మొదటి పేజీ తరువాయి

నిబంధనలకు నిలువునా పాతర ప్రతి కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థ ముందు తాము వసూలు చేసే ఫీజుల వివరాలు, రవాణా చార్జీలు డిస్ ప్లే బోర్డులో పెట్టాల్సి ఉంటుంది. అలాంటిది నార్పల మండల పరిధిలో ఎక్కడ కూడా ఆ పరిస్థితి కనపడటం లేదు. నిబంధనల మేరకు ఉపాధ్యాయులకు జీతాల చెల్లింపులు ఉండవు. ఏ ప్రైవేట్ విద్యాసంస్థ తమ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు నెలకు రూ.15 వేలకు మించి జీతాలు ఇవ్వడం లేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. వేలు, లక్షల రూపాయల్లో ఫీజులు వసూలు చేసే విద్యా సంస్థలు తమ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు మాత్రం తమ కష్టానికి తగ్గ ప్రతి ఫలం అందటంలేదని వాపోతున్నారు.

**యథేచ్ఛగా పుస్తకాలు, యూనిఫాంల అమ్మకాలు**

ప్రతి విద్యా సంవత్సరం స్టేషనరీ పేరుతో ప్రైవేటు విద్యాసంస్థలు లక్షల రూపాయల్లో దండుకుంటున్నాయి. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఎలాంటి నోటు పుస్తకాలు, అచ్చు పుస్తకాలు, విక్రయించరాదనే నిబంధనలు ఉన్న ఎక్కడా పాటించడం లేదు. ఇష్టానుసారం పుస్తకాలు, యూనిఫామ్ ఇతర స్టేషనరీ పేరుతో దోచుకుంటున్నా ఈ విద్యాసంస్థలను ప్రశ్నించే నాథుడే కరువయ్యారు. కట్టడి చేయాల్సిన ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడంతో వీరి దోపిడీకి విద్యార్థుల తల్లిదండ్రులు బలైపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీనుండి రక్షించాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. విద్యార్థి సంఘాల నాయకులు కూడా జిల్లా కేంద్రానికి పరిమితం కాకుండా ఇలా మండలాలపై కూడా దృష్టి పెట్టి ఈ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీకి చరమ గీతం పాడాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. నార్పల లోని ఏ ఏ కార్పొరేట్ పాఠశాలలలో అవినీతి జరుగుతుందో మరో కథనంలో మీ ముందుకు.

## అవార్డు సాధించిన బ్యాంకులో సిబ్బంది కొరత

### ఖాతాదారులు ఎక్కువ, బ్యాంకు సేవలు తక్కువ




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప గ్రామంలో మొట్టమొదటిగా స్థాపించిన బ్యాంక్ కార్పొరేషన్ బ్యాంక్, బెలుగుప్ప గ్రామమే కాక చుట్టుపక్క గ్రామాలకు ఖాతాదారులకు, రైతులకు, ప్రజలకు, వ్యాపారస్తులకు ఎన్నో సేవలు అందించిన బ్యాంకు కార్పొరేషన్ బ్యాంక్ అని, ఇప్పుడు పేరు మార్పిడితో యూనియన్ బ్యాంక్ గా పేరు మార్చబడింది. ఈ బ్యాంక్ అనంతపురం జిల్లాలో 2022లో మరియు 2024 సంవత్సరాల్లో రెండుసార్లు ఉత్తమ బ్యాంకుగా అవార్డు కూడా లభించిందని, గతంలో 8 మంది సిబ్బందితో 30 వేల అకౌంట్లతో బ్యాంకు అభివృద్ధి చెంది, ఉత్తమ బ్యాంకు గాపేరు పొందిందని, కానీ 2025 సంవత్సరంలో ఇదే యూనియన్ బ్యాంకులో అదే బ్యాంక్ ఖాతాదారులు 30 వేల మంది ఉన్నారని, అందులో క్రాప్ లోన్ పొందిన రైతులు 4000 మంది, డ్వాక్రా మహిళా సంఘాలు 400 ఉన్నాయని, బ్యాంకు లావాదేవీలు కోట్లలో జరుగుతున్నాయని, ఇలాంటి బ్యాంకులో ఇప్పుడు నలుగురు సిబ్బంది మాత్రమే ఉన్నారని క్రాప్ లోన్లు, తల్లికి వందనం, బంగారు లోన్లు, లావాదేవీలకు అధిక సంఖ్యలో ఖాతాదారులు రావడంతో సమయం ఎక్కువ పడుతుందని, పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని లబ్ధిదారులు వాపోతున్నారు, ఖాతాదారులు బ్యాంకులో గంటల తరబడి నిలబడాల్సి వస్తుందని, అంతేగాక బ్యాంకుల్లో లావాదేవుల కోసం వందల మంది వస్తుంటారని సిబ్బంది లేకపోతే ఎలా అని మాట్లాడుకోవడం జరుగుతుంది. సిబ్బంది తక్కువ ఉండడంతో రైతుల క్రాప్ లోన్ రెన్యువల్ తొందరగా జరగడంలేదని రైతులు వాపోయారు, కావున పై అధికారులు స్పందించి అధిక సిబ్బందిని నియమించి బ్యాంకులో పనులు త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని బ్యాంక్ ఖాతాదారులు అధికారులకు విన్నవించుకున్నారు.

## సచివాలయాలకు దిక్కు ఎవరు?






**విధులకు డుమ్మా కొడుతున్న సిబ్బంది**

**రిజిస్టర్‌లో సంతకాలు చేసి కనపడని అధికారులు**

**సచివాలయం 3కి దిక్కెవరు**

**అవస్థలు పడుతున్న ప్రజలు**

కనేకల్లు, మేజర్ న్యూస్ : గత ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థను పెట్టి లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పిం చిం ది. కానీ నేడు సచివాలయ సిబ్బంది సేవ లు అందించడంలో విఫలం చెందారు సచివాలయ వ్యవస్థను పరివేక్షణ లేకపోవడం వలనే సిబ్బంది విధులకు వచ్చి సంతకాల చేసి వెళ్ళిపోతూ ఉన్నారని ప్రజలు ప్రతి రోజూ వచ్చి సిబ్బంది లేకపోవ డంతో వెనుతిరుతున్నా మని పలువురు తెలిపారు. కనేకల్ మండల కేంద్రంలోని సచివాలయం మూడులో ప్రజలు ఎప్పుడు పోయినా ఖాళీ కుర్చీలు దర్శనమిస్తూ ఉంటాయి సచివాలయం 2 పైన సచివాలయం 3 ఉండడంతో సిబ్బంది ఉండేది లేది ఎవరికి తెలియదు. తమ పనుల కోసం వెళ్లిన ప్రజలకు మాత్రమే అక్కడ ఖాళీ కుర్చీలు దర్శన మిస్తున్నాయని అర్థమవుతుంది. సచివాలయ అధికారే సిబ్బందికి విధులకు సక్రమంగా హాజరుకావాలని పని వేళలు పాటించాలని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని రిజిస్టర్ లో సంతకాల చేసి వెళ్తున్నారని సాక్షా త్తు ఒక అధికార తెలిపారు. తల్లికి వం దనం పథకంలో అనర్హులుగా నమోదై న ప్రజలు తమ అర్హతను ఇచ్చేందు కు సచివాలయంకు వెళితే ఫ్యాన్లు తిరుగుతుంటాయి లైట్ వెలుగుతుంటాయి కానీ సిబ్బంది మాత్రం కనబడరని ప్రతిరోజు ఇదే తంతు నడుస్తుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. సిబ్బంది ఇలా చేస్తే ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు మేము ఎలా అందుకో గలము జీతాలు తీసుకొని పనులకు డుమ్మా కొడుతు న్న సిబ్బందిపై చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందికి లేకుండా చూచేలా చర్యలు చేపట్టాలని సచివాలయం మూడు ప్రజలు కోరుతున్నారు.

**ఇదే విషయాన్ని ఎంపీడీవో విజయ్ సింహ రెడ్డిని వివరణ కోరగా...**

ప్రతి సచివాలయాన్ని సందర్శించి సచివాలయ సిబ్బంది ప్రజలకు చేస్తున్న సేవలను తెలుసుకొని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో విజయ్ సింహ రెడ్డి తెలిపారు.

## అంగన్వాడి కందిపప్పు మింగేశారు వార్తకు స్పందన

### అంగన్వాడి కేంద్రానికి వెళ్లి మరి కందిపప్పు అప్పగింత






అమరాపురం మేజర్ న్యూస్ : నేటి దినపత్రిక సూర్య పత్రిక నందు ప్రచురితమైన అంగన్వాడీ కందిపప్పు మింగేశారు! మంచి నూనె ప్యాకెట్ కు ఎలుక కొరికిందంట అనే కథనానికి అధికారుల స్పందించారు. హఠాత్తుగా ఉదయాన్నే అంగన్వాడి కేంద్రానికి వెళ్లి అంగన్వాడీ కార్యకర్తకు కందిపప్పు అప్పగింత జరిగిపోయింది. ఈ ఘటనపై స్వయాన తాసిల్దార్ లక్ష్మీనరసింహం ప్రత్యేక చొరువ తీసుకొని కిందిస్థాయి అధికారులకు ఆదేశించినట్లు ఆయన చరవాణి ద్వారా నేటి దిని పత్రిక సూర్యప్రతినిధితో తెలియజేశారు. అనంతరం అంగళ్ళ ద్వారా కందిపప్పు కొనుగోలు చేసి గర్భిణి చిన్నపిల్లలు బాలింతలకు వంట చేసి పెట్టిన అంగన్వాడీ కార్యకర్త చంద్రకళను ప్రశంసించారు. ఏవైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని త్వరతగిన సమస్యలు పరిష్కరించడానికి నా వంతు కృషి చేస్తానని తాసిల్దార్ నరసింహం తెలిపారు. నేటి దినపత్రిక సూర్య కు అంగన్వాడీ కార్యకర్త మరియు స్థానిక ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేరుకే ఆసుపత్రి.. వైద్యులంతా అద్దెకే

**అనంతపురం క్రైమ్, మేజర్ న్యూస్ :** అది నగరంలోనే ఒక ప్రముఖ ఆసుపత్రి.. పేరు చూస్తే ఘనంగా అమరావతి అని పెట్టుకున్నారు... రోగం వచ్చి ఆ ఆసుపత్రికి వెళ్తే.. అక్కడ అందేది చికిత్స కాదు.. నరకం ఎలా ఉంటుందో చూపిస్తారు. కాలుకు కట్టమంటే.. గుండెకు ఆపరేషన్ చేసేంత ఘనమైన వైద్యులు అక్కడ ఉన్నారు. వైద్యుడి కాకపోయినా నాలుగు డబ్బులున్నాయని.. సొంతంగా ఆసుపత్రి నిర్మించి.. నలుగురు డాక్టర్లను అద్దెకు పెట్టుకుని.. అదో పెద్ద ఆసుపత్రిగా చలామణి చేసుకుంటూ రోగులను ముప్ప తిప్పలు పెడుతున్న పరిస్థితికి ప్రత్యక్ష నిదర్శనం.. ఆ బాధితుడు.. మొన్నటి వరకు మీడియా రంగంలో ఎంత చలాకిగా పని చేసుకుంటూ వెళ్లిన ఆ యువకున్ని మంచానికి పరిమితం చేసిన పరిస్థితి చూడండి... ఒక మీడియాలో పని చేసే వ్యక్తికే ఇలా ఉంటే.. ఇక సామాన్యుల పరిస్థితి ఏంటి..

సంగాల సుదర్శన రెడ్డి అనంతపురం నగరంలో ప్రముఖ న్యూస్ ఛానల్ లో కెమెరామెన్ గా పనిచేస్తున్నారు. గత ఏడాది ఆగష్టు 14వ తేది విధులు ముగించుకుని ఆఫీస్ నుంచి ఇంటికి వెళ్తుంగా వీధిలో కుక్కలు అడ్డురావటంతో ద్విచక్ర వాహనం నుంచి కింద పడ్డాడు. వెంటనే స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించి..ప్రాథమిక చికిత్స చేయించుకుని ఇంటికి వెళ్లాడు. మోకాలు నొప్పి రావడంతో 17వ తేదీ ప్రభుత్వాసుపత్రికి సమీపంలో ఉన్న అమరావతి హాస్పిటల్‌కు వెళ్లాడు. అక్కడ ఎంఆర్ఐ రిపోర్ట్ తీసుకురమ్మని చెప్పారు. రిపోర్ట్ చూశాక.. సర్జరీ అవసరం లేదు మూడు వారాలు బెడ్ రెస్ట్ తీసుకుంటే సరిపోతుందని చెప్పి పంపారు. నొప్పి తగ్గకపోవడంతో మూడు వారాలు అనంతరం అమరావతి హాస్పిటల్ కి వెళ్లగా సర్జరీ చేయాలి అని చెప్పారు. బెంగళూరుకు వెళ్లి సర్జరీ చేయించుకుంటానని వైద్యులకు చెప్పాడు. అయితే అక్కడి వైద్యులు కాసులు చేజారిపోతాయని భావించి.. ఇక్కడ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కూడా ఉంది.. బెంగళూరు నుంచి డాక్టర్ ఇక్కడికి వస్తాడు... అన్ని మేము చూసుకుంటాం అని చెప్పారు. వైద్యులు అంత నమ్మకంగా చెప్పడంతో అమరావతి హాస్పిటల్లోనే సెప్టెంబర్ 15వ తేదీ సర్జరీ చేయించారు. సెప్టెంబర్ 18వ తేదీ డిశ్చార్జ్ చేశారు. సర్జరీ తర్వాత మోకాలు వద్ద చాలా వాపు పెరిగింది. ఇది విషయాన్ని డాక్టర్ ని అడిగినా.. డాక్టర్ కోపంగా డాక్టర్ నేనా నువ్వా ఆరు వారాలు ఉంటుంది అని చెప్పినా కదా అంటూ ఆగ్రహించాడు. అక్టోబర్ 2వ తేదీ మోకాలు నొప్పి ఎక్కువ కావడంతో ఆసుపత్రికి వెళ్లాడు. పెయిన్ కిల్లర్ ఇంజక్షన్ ఇస్తాను అని చెప్పి.. ఇంజక్షన్ ఇచ్చిన తర్వాత డాక్టర్ మాయమయ్యాడు. అక్టోబర్ 3వ తేదీ తెల్లవారుజామున 2 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు భరించలేనంత నొప్పి రావడం జరిగింది. అప్పుడు హాస్పిటల్స్ సిబ్బంది గాని డాక్టర్ గాని ఎవరు నన్ను చూడలేదు.. డ్యూటీలో ఉన్న నర్సు ఏమి చేయలేం ఉదయం డాక్టర్ వస్తాడు అంతవరకు భరించాల్సిందేనని దురుసుగా ప్రవర్తించారు. ఆ తర్వాత రోజు నుంచి ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతూ స్కానింగులు చేయించి.. చివరకు మార్క్ హాస్పిటల్ కి వెళ్లాలని చెప్పారు.

### మోకాలి నొప్పి వస్తే గుండె డాక్టర్ దగ్గరికి పంపారు

మోకాళ్ళ నొప్పి వస్తే.. కార్డియాలజీకి వెళ్లమనీ చెబుతున్నారంటే.. మా ఫ్రెండ్ ఉన్నాడని చెప్పి.. ఆతర్వాత డివిటి ఫామ్ అయిందని మోకాలు సెప్టిక్ అయిందని అది ప్రాణాలకు ప్రమాదం అని అమరావతి హాస్పిటల్ యాజమాన్యం గోప్యంగా ఉంచింది. అక్కడ వారు.. శరీరంలో ఏర్పడ్డ క్లాట్ నీ కరిగించడం కోసం ట్రీట్మెంట్ స్టార్ట్ చేశారు. చివరకు సవేరా హాస్పిటల్ లో మళ్లీ స్కానింగ్ చేసి మీరు హైదరాబాద్ గాని బెంగళూరు గాని వెళ్లండని చావు కబురు చల్లగా చెప్పారు. ఇక్కడే ఉంటే పేషెంట్ చనిపోయే ప్రమాదం ఉందని వివరంగా చెప్పి అక్కడనుండి బెంగళూరుకి ఎమర్జెన్సీగా అంబులెన్స్ లో పంపించారు. అక్టోబర్ 5వ తేదీ తెల్లవారుజామున బెంగళూరులోని నారాయణ హృదయాలయ హాస్పిటల్ కి వెళ్లగా... అక్కడ ఎమర్జెన్సీగా చికిత్స చేసి లంగ్స్ లో ఐవిసి ఫిల్టర్ అమర్చి చికిత్సలు అందించారు. అక్కడే అడ్మిట్ అయి.. సెప్టెంబర్ 15వ తేదీ అమరావతి హాస్పిటల్ లో చేసిన సర్జరీ లిగమెంట్ ఏసీఎల్ పూర్తిగా దెబ్బతిన్నాయి అని.. ఇన్ఫెక్షన్ తో ఎక్కువ బాడీ డ్యామేజ్ చేస్తున్నాయని అవి తీసి వేశారు. ఆ తర్వాత అక్కడ వైద్యుల సూచన మేరకు ఏప్రిల్ 18వ తేదీ సర్జరీ చేశారు. ఇప్పుడు అంతా బాగుందని.. నిర్ధారిస్తే డాక్టర్స్ జులై లో లేదా ఆగస్టు మాసంలో మోకాలికి సర్జరీ చేసి లిగమెంట్ వేస్తాము అని చెప్పారు. లిగమెంట్ సర్జరీ అయిన రెండు వారాలకి వ్యాస్ కలర్ సర్జరీ చేసి లంగ్స్ లో వేసిన ఐవిసీ ఫిల్టర్ రిమూవ్ చేస్తాము అని చెబుతున్నారు. ఇలా అమరావతి ఆసుపత్రి పుణ్యమా అని ప్రాణాల మీదకు తెచ్చారు. ఇప్పటివరకు సుదర్శన్ రెడ్డికి ఈ చికిత్సకు రూ.30 లక్షల వరకు ఖర్చు అయింది. ఇదంతా అమరావతి ఆసుపత్రి యజమాన్యానికి వివరిస్తే తాము చేసిన తప్పుకు ఇంత ఖర్చు అయ్యింది కాబట్టి తాము సహాయం చేస్తాములే చికిత్స తీసుకోండి అని చెప్పి ఇప్పుడు చేతులెత్తేశారు.

### ఇది అమరావతి ఆసుపత్రి వారి నిర్వాకం.

పూర్తిస్థాయిలో న్యాయం జరగాలని న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని జర్నలిస్ట్ సంఘాలు జర్నలిస్టు సుదర్శన్ రెడ్డికి మద్దతు తెలిపారు. జర్నలిస్టు సుదర్శన్ రెడ్డికి పూర్తి న్యాయం చేయాలని జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేశారు.

# యోగాతో మానసిక ఆరోగ్యం..

## ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ


**శింగనమల, మేజర్ న్యూస్ :** యోగాంధ్ర-2025 మహోత్సవాల్లో భాగంగా శింగనమల నియోజకవర్గం,శింగనమల మండలం కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ మైదానంలో నిర్వహించిన సామూహిక యోగ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవ నాయుడు తో కలిసి శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. మండల అధికారులు,కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి యోగాసనాలు చేశారు.యోగాంధ్ర కార్యక్రమం జయప్రదం చేసిన ఏంపీడీఓ భాస్కర్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రజల శ్రేయస్సు కోరుకునే వ్యక్తులు కాబట్టి భారతదేశమంతటా ఈ యోగాంధ్ర కార్యక్రమాన్ని తీసుకొచ్చి దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ రోజులో ఒక గంట యోగా చేసే విధంగా అందరికీ అవగాహన కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు.ప్రతిరోజు మనం ఎన్నో పనుల్లో ఒత్తిడికి గురవుతుంటాం. ప్రతి ఒక్కరు రోజులో ఒక గంట సేపు యోగా తప్పనిసరిగా యోగా చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబుని స్ఫూర్తిగా తీసుకొని,ప్రతిరోజు యోగా చేయాలని కోరారు. యోగా చేయడం వలన మనం ఆరోగ్యంగా ఉండడమే కాకుండా,ఏదైనా చిన్న చిన్న శ్వాస సమస్యలున్నా కూడా అవి తగ్గేదానికి అస్కరం ఉంటుందన్నారు.ఈ యొక్క యోగ కార్యక్రమాన్ని దయచేసి ఇక్కడ ఉన్న వాళ్లంతా కూడా నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి తెలియజేసి, వాళ్లని కూడా ప్రతిరోజు యోగా చేసే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. ఈనెల 21న విశాఖపట్నం లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ముఖ్య అతిథిగా హాజరవ్వనున్న "యోగాంధ్ర-2025" కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని



పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవ రెడ్డి,టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరసనాయుడు,తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్ బాబు,రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ య.ఆదినారాయణ,సీనియర్ నాయకులు మారుతీ నాయుడు,టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ,బిజేపి మండల అధ్యక్షులు బొమ్మన ఓబిరెడ్డి,మాజీ జెడ్పీటీసీ శాలిని,చితంబరి దొర,ఆయకట్టు చైర్మేన్ బోయ సత్యనారాయణ,కాయల అనిల్ యాదవ్ ,రమణ యాదవ్ ,సురేష్ యాదవ్ ,మహేష్ యాదవ్ ఏంపీడీఓ భాస్కర్ ,తహశీల్దార్ శేషారెడ్డి,సీఐ కౌలుట్లయ్య,సీడీపీఓ చల్లా లలిత,తరిమెల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శంకర్ నాయక్ ,ఎంఈఓ నరసింహరాజు, ఏపియం ఈశ్వరయ్య,కెజిబివి ఎస్ఓ గీతారాణి,ఏపీఓ ఇంఛార్జ్ దామోదర్ ,ఏఓ నాగభూషణ రెడ్డి,కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు, విద్యార్థులు,అంగన్వాడి సిబ్బంది,వైద్య సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కు కిట్లు పంపిణీ చేసిన మండల టిడిపి నాయకులు

**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలం లో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మరియు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు సుంకులమ్మ కాలనీ నందు ఉన్న ఎలిమెంటరీ స్కూల్ నందు పిల్లలకు పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, బూట్లు, యూనిఫామ్స్ పిల్లల స్కూల్ కిట్ ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమం నందు మన కూడేరు సర్పంచ్ లలితమ్మ, మండల కన్వీనర్ మురళి, జయప్రకాష్ గౌడ్, నారాయణస్వామి, గొల్ల వెంకటేష్, ఎద్దుల సుధాకర్, రోగన్నాల నాగరాజ్, బొమ్మనేని రమేష్, బొమ్మనేని చంద్ర, గండి



రామంజి, చోళ సముద్రము ప్రకాష్, ప్రధానోపాధ్యాయురాలు సారమ్మ, ఉపాధ్యాయుడుతిమ్మరాజు, ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పథకాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలి

## చిన్న ముష్టూర్, పెద్ద ముష్టూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వ్యవసాయ పథకాలపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని చిన్న ముష్టూర్, పెద్ద ముష్టూర్ గ్రామాల్లో పోలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రామకృష్ణుడు మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రాయితీ విత్తన వేరు శనగ రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతు సాగు చేసిన వేరుశనగ పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతం సాగులో ఉన్న ట్యాగ్ 24 రకం వేరుశనగ పంట కాలం నాలుగు నెలలని, బోరు బావి కింద వేసవిలో విత్తిన వేరుశనగ పంట కాలం 80 నుంచి 90 రోజులని, పంటకు అక్కడక్కడ శనగపచ్చ పురుగు, పచ్చ దోమ ఆశించినట్లు సూచించారు. దీని నివారణకు లామ్మడా సహాలోత్రిన్ 2 ఎమ్.ఎల్/ లీటర్, తయోమితాగ్జామ్1 గ్రాము/ లీటరు నీటిలో కలిపి ఎకరాకు 150 లీటర్ల నీటిలో 300 ఎం ఎల్ చొప్పున పిచికారి చేయాలని, అదేవిధంగా 150 గ్రాములు కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ప్రస్తుతం పంట 90 రోజుల కాలవ్యవధి అయినందున తిక్క ఆకు మచ్చ తెగులు సోకె అవకాశం ఉందని, పంటలు బూజు తెగలు కూడా ఆశించే అవకాశం ఉన్నందున తెగులు నివారణకు టేబు కొనుజోల్ 1ఎం.ఎల్ / లీటర్ కలిపి పిచికారి చేయాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతు చంద్రబోస్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది భీమేష్, రాధిక గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రైతులను లాభసాటి వ్యవసాయం వైపు మార్చడమే ప్రభుత్వ లక్ష్యం

## మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య



**విడపనకల్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే దిశగా రైతాంగాన్ని అన్ని విధాల ప్రోత్సహిస్తుందని, రైతులు వ్యవసాయ శాఖ సూచనలు మేరకు పంటలను సాగు చేయాలని రైతు శిక్షణ కేంద్రం ఏవో లక్ష్మీనరసింహులు, మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య రైతులకు అవగాహన కల్పించారు. బుధవారం మండల పరిధిలోని పాల్తూరు గ్రామ పొలాల్లో ఏవో హెచ్. పెన్నయ్య ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించగా అనంతపురం రైతు శిక్షణ కేంద్రం ఏవో లక్ష్మీ నరసింహులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ మొదలైందని, రైతులు సేంద్రియ సాగు పద్ధతులు అనుసరించి పశువుల ఎరువు వినియోగిస్తే నేల సారవంతమై , మొక్కలు ఆరోగ్యవంతమై రైతులకు ఆశించిన దిగుబడి సాధ్యమవుతుందని గుర్తు చేశారు. కంది విస్తీర్ణం పెరిగిన నేపథ్యంలో అధిక దిగుబడి ఇచ్చే రకాలు నిర్మల్ 900, ఎల్. ఆర్. జి 51, ఎల్.ఆర్.జి 105 వంటి మంచి రకాలు సాగు చేయాలని అవగాహన కల్పించారు. మట్టి పరీక్షలు చేయించి వాటి ఫలితాల ఆధారంగా రసాయనక ఎరువులు వాడాలని గుర్తు చేశారు. గ్రామ రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో సాగులో ఉన్న వేరుశనగ పంటను పరిశీలించారు. పంటను ఆకు తినే పురుగు, శనగపచ్చ పురుగు ఆశిస్తోందని, పురుగు నివారణకు ఇమ మేక్టిన్ బెంజేట్ 1 గ్రాము, వేప నూనె 5 ఎంఎల్ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఆకు మచ్చ తెగులు నివారణ కోసం హేక్సీ కొనజోల్ 2 ఎంఎల్ ఒక లీటరు నీటిని కలిపి పిచికారి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ మెర్సీ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

వైకాపా కౌన్సిలర్లతో మంతనాలు..! ఆఫర్ చేస్తున్న ససేమీరా అంటున్న కౌన్సిలర్లు..?




# చైర్మన్ స్థానం కైవసం కోసం దేశం నేతల ప్రయత్నాలు..


**శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పురపాలక సంఘాన్ని కైవసం చేసుకోవడానికి తెలుగుదేశం పార్టీ నాయకులు విస్తృత ప్రయత్నాలు చేస్తున్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో 20 కౌన్సిలర్ స్థానాలు ఉండగా గత మున్సిపల్ ఎన్నికలలో వైకాపాకు 14, టిడిపికి ఆరు స్థానాలు లభించాయి. శాసనసభ ఎన్నికల అనంతరం వైకాపా నుంచి ఒక కౌన్సిలర్ తెలుగుదేశం పార్టీలో చేరారు. దీంతో టిడిపి కౌన్సిలర్ల సంఖ్య 7 కు పెరిగింది. శ్రీ సత్య సాయి జిల్లాలోని హిందూపురం తో పాటు కదిరి, మడకశిర మున్సిపాలిటీలలో కొద్ది నెలల క్రితం చైర్మన్ స్థానాలను తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది.**

పుట్టపర్తి. మేజర్ న్యూస్:

జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని చైర్మన్ స్థానాన్ని సైతం కైవసం తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు భావిస్తూ వచ్చారు. మున్సిపల్ ఎన్నికలకు మరో తొమ్మిది నెలలు మాత్రమే ఉండగా, వైకాపా ఆధ్వర్యంలో ఉన్న మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని దక్కించుకోవడానికి ఇటీవల తెలుగుదేశం పార్టీ నాయకులు కసరత్తు ముమ్మరం చేశారు. జిల్లాలో ఇప్పటికే మూడు చైర్మన్ స్థానాలు తెలుగుదేశం పార్టీ ఖాతాలో పడగా, పుట్టపర్తి స్థానాన్ని సైతం తమ ఖాతాలో వేసుకోవాలని భావిస్తూ ఆ పార్టీ నేతలు ప్రయత్నాలు చేపట్టారు. అందులో భాగంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు గత మూడు రోజులు నుంచి కసరత్తు వేగం చేసినట్టు తెలుస్తోంది. వైకాపా నుంచి గెలుపొందిన కౌన్సిలర్లలో ముగ్గురిని తమ వైపుకు లాగేసుకుంటే, చైర్మన్ స్థానాన్ని దక్కించుకోవచ్చునని భావించి గత మూడు రోజుల నుంచి వైకాపాకు చెందిన పలువురు కౌన్సిలర్లతో మంతనాలు చేస్తున్నట్టు తెలిసింది. ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టి అతడిని పదవి నుంచి తప్పించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓటు వేయాలని కోరుతూ పలువురు కౌన్సిలర్లకు పలు రకాలుగా గాలం వేస్తున్నట్టు తెలుస్తోంది. వైయస్సార్ కు చెందిన13 మంది కౌన్సిలర్లలో ఇప్పటికే పలువురు కౌన్సిలర్లు చైర్మన్ తో విభేదిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం పెడితే, వైకాపాకు చెందిన కౌన్సిలర్లు అనుకూలంగా ఎంత మంది ఓటు వేస్తారు అన్న విషయంలో ఆ పార్టీ నాయకులలో చర్చ ప్రారంభమైంది.

**శతజయంతి వేడుకల నిధులపైనే**

ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి పట్టణంలో ఈ ఏడాది నవంబర్ లో జరిగే శతజయంతి వేడుకల నిధులపైనే అందరి దృష్టి నెలకొన్నది. శత జయంతి వేడుకల సందర్భంగా ప్రధానమంత్రి తో పాటు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు, కేంద్ర మంత్రులు, పలు దేశాలకు చెందిన ప్రముఖులు పెద్ద ఎత్తున పుట్టపర్తికి వచ్చే అవకాశం ఉంది. శత జయంతి వేడుకలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేయడానికి సిద్ధమవుతున్నాయి. జయంతి వేడుకలకు దాదాపు 100 కోట్లతో పనులు చేపట్టడానికి ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశారు. 100 కోట్లకు పైగా పనులు చేపట్టే సమయంలో పుట్టపర్తి మున్సిపల్ పాలకవర్గం అనుకూలంగా ఉన్నట్టయితే, పనులు చేసి కాస్త సంపాదించుకోవచ్చునన్న ముందస్తు ఆలోచనతో పలువురు నాయకులు చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా మూడు రోజుల నుంచి చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టడం, వైకాపా నుంచి పలువురు కౌన్సిలర్లను తమ వైపుకు తిప్పుకోవడం కోసం తెలుగుదేశం పార్టీ నాయకులు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం.




ఒకే చోట.. 27ఏళ్లుగా పాతుకుపోయి

# కరెంట్‌లో.. 'కలెక్షన్ కింగ్'

- **అటెండర్ నుండి జూనియర్ అకౌంట్ ఆఫీసర్ వరకు అంచెలంచెలుగా**
- **లంచం ఇవ్వనిదే కదలని ఫైల్స్**
- **ఈ అధికారి ప్రవర్తన పై మహిళా ఉద్యోగినులు పలుమార్లు ఉన్నతంగా ఫిర్యాదు**
- **లెక్కకు మించిన అక్రమాస్తులు దర్యాప్తు సంస్థలు నిఘా పెడితే అంతే సంగతి...**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** డబ్బు డబ్బు డబ్బు.. ఆ అధికారి నోటి నుండి మాట రావాలన్నా, ఆయన టేబుల్ పై ఉన్న ఏ ఫైలైనా కదలన్న ఇవ్వాల్సింది అదే. ఆ మనీ ఇవ్వకుంటే ఆ కార్యాలయంలో ఏ పనైనా జాంతా నై. ఈ అధికారి ఏ స్థాయిలో ఎదిగాడంటే మొత్తం కార్యాలయాన్ని శాసించే స్థాయిలో ఒకే చోట అటెండర్ ఉద్యోగం నుండి జూనియర్ అకౌంట్ ఆఫీసర్ వరకు ఎదిగాడంటే మీరు నమ్ముతారా. ఏకంగా ఒకటి కాదు రెండు కాదు 27 ఏళ్లుగా ఒకే చోట పాతుకుపోయి మరి ఆ కరెంట్ కార్యాలయంలో కలెక్షన్ కింగ్ గా తన పేరు సార్థకం చేసుకుంటున్నాడట. అచ్చుటనే సంపాదించిన ఇతని అక్రమ ఆస్తులు రూ.కోట్లలోనే లెక్కలేనన్ని, ప్రభుత్వానికి లెక్క చూపకుండా జమ చేసుకున్నాడని అత్యంత విశ్వసనీయ సమాచారం. నిజాయితీగా దర్యాప్తు అధికారులు నిఘా పెడితే ఈ ఇంటి దొంగ కలెక్షన్ కింగ్ కు కటకటాలేనని అంటున్నారు ఆ కార్యాలయంలోని పలువురు సిబ్బంది. ఆ కరెంట్ కార్యాలయంలో పని చేసే మహిళా అధికారిణిల పట్ల కూడా అసభ్యంగా ప్రవర్తించి ఉన్నత స్థాయి అధికారుల చేత కూడా ఈయన ఛీవాట్లు అందుకున్నాడని తెలిసింది. అసలు ఎవరా అధికారి ఏంది కార్యాలయం అన్న వివరాలు ఒకసారి పరిశీలిస్తే.... ఏపీఎస్పీడీసీఎల్ ఎస్సీ కార్యాలయంలో ఆ ఉద్యోగి పని చేస్తున్నాడు. ఇతను ఎమ్ఆర్‌టి సెక్షన్లో జాయిన్ అయిన తర్వాత ఎల్‌డిసిగా జనరల్ సెక్షన్ లో అక్రమాలకు పాల్పడుతూ యుడిసిగా పెన్షన్ సెక్షన్లో లంచాలకు అలవాటు పడిపోయి ప్రస్తుతం జేఏవోగా సర్కిల్ ఆఫీస్ క్యాష్ సెక్షన్ సీటులో పాతుకుపోయాడట. యూడిసీగా ఉన్న సమయంలోనే మహిళా ఉద్యోగుల పట్ల దురుసు గా ప్రవర్తించడంతో ఈయనపై హైదరాబాదులోని కార్పొరేషన్ అధికారులకు కంప్లైంట్ కూడా ఇచ్చారని తెలిసింది. అయితే ఆ విచారణ నుండి తప్పించుకునేందుకు కులాన్ని పాతికగా అక్కడ ఏవో మీద వాడినట్లు తెలిసింది. అయితే ఏ అధికారి అని తెలిసిన ఆయన జోలికి ఎందుకు వెళ్ళరు అంటే ఆయనో విభిన్న ప్రతిభ వంతుడు కనుకే అంటున్నారు. అయితే అవినీతి చేసి అక్రమ ఆస్తులు కూడా పెడుతున్న ఈ అధికారి పట్ల దర్యాప్తు అధికారులు జాలి చూపుతారా నిజాయితీగానే విచారణ జరిపి తమ చిత్తశుద్ధి నిరూపించుకుంటారా అన్న తెలియాల్సి ఉంది.. ఈ అధికారికి సంబంధించిన మరింత సమాచారం ఏ ఏ పనికి ఎంతెంత వసూలు చేస్తాడు అన్న విషయాలు, ఈ అధికారి ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నాయి అన్నది మరో కథనంలో మేజర్ న్యూస్ వివరించే ప్రయత్నం చేస్తుంది.







# హెర్బ్ హెల్ ట్రీట్మెంట్..

ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుతున్న వెల్నెస్ సెంటర్లు..

**క్యాన్సర్.. గుండె జబ్బులు.. కాలేయం.. కిడ్నీ.. దీర్ఘకాలిక జబ్బులకు చికిత్స..?**

**మ్యాజిక్ రెమిడి యాక్ట్ అమలు చేసేరా..?**

**ఆయుష్.. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఏమి చేస్తున్నారు..?**

**భారతదేశ ప్రాచీన ఆయుర్వేద వైద్యాన్ని పెద్దగా అంగీకరించని అమెరికా, జర్మనీ, యూరోప్ దేశాల వారు మాత్రమే ఆయుర్వేదం శాస్త్రంలోని మొక్కల ద్వారా తీసిన ప్రొడక్ట్స్ ను హెర్బల్ పేరిట కొనుగోలు చేస్తారు. అది కూడా ఎంతో క్వాలిఫైడ్ అయిన డాక్టర్ల ప్రెస్క్రిప్షన్ మేరకే. మరి వెల్నెస్ సెంటర్లలో ప్రామాణికంగా వైద్యుల పర్యవేక్షణ లేకుండా జబ్బులు తగ్గిస్తామని ప్రొడక్టులు అంటగడుతున్నారు..? ఒక అనంతపురం నగరంలోనే 2 వేల మందితో నెల నెల 9వేల నుండి 15 వేల రూపాయలు ఒక్కొక్కరితో వసూలు చేస్తున్నారు. ఈ దందా లోని మరిన్ని చీకటి కోణాలు "నేటి దినపత్రిక సూర్య" వరుస కథనాల ద్వారా పాఠకుల ముందుకు తీసుకురాబోతోంది.**

అనంతపురం, మేజర్ న్యూస్

అందంపై ఆశ... రోగాలు లేని శరీరం... ప్రజల అమాయకత్వమే పెట్టుబడిగా వెలిసిన కొన్ని హెర్బల్ వెల్నెస్ సెంటర్లు ఇస్తున్న హెర్బ్ హెల్ ట్రీట్మెంట్ కారణంగా ఎంతోమంది ఆస్పత్రుల పాలు కావాల్సి వస్తోంది. అలోపతి, ఆయుర్వేద, యునాని, యోగ హోమియో, సిద్ధ వంటి వైద్యాలు మాత్రమే చేయాల్సి ఉంటుంది. ఇవి కాకుండా వేరే పేర్లతో రోగాలు నయం చేస్తామని ప్రొడెక్టులు విక్రయించినా.. వైద్యం చేసిన వారు శిక్షార్హులు అవుతారని చట్టం చెబుతోంది. మరి వెల్నెస్ సెంటర్లలో జరుగుతున్నది ఏమిటి..? కేవలం బరువు తగ్గిస్తామని న్యూట్రిషన్ ప్రొడక్ట్స్ మాత్రమే ఇస్తున్నారా..? లేక క్యాన్సర్, గుండె జబ్బులు, కాలేయం, కిడ్నీ వంటి దీర్ఘకాలిక జబ్బులు కూడా తగ్గిస్తామని వైద్యం చేస్తున్నారా..? ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతూ.. కాసుల కోసం ఆరోగ్యాలతో ఆటలాడుతున్న గుత్తి రోడ్‌లోని డ్రీమ్ ఇట్ డు ఇట్.. బళ్లారి బైపాస్‌లోని ఇంకో సెంటర్‌తో పాటు నగరంలోని అనేక ప్రాంతాల్లో ఇలాంటి సెంటర్లు వెలిశాయి. క్వాలిఫైడ్ డాక్టర్ల పర్యవేక్షణ లేకుండా సొంత వైద్యం పేరిట కమిషన్ల కోసం హెర్బల్ ప్రొడక్ట్స్ అంటగడుతూ.. రోగాలు నయం చేస్తామని ప్రచారం చేసుకుంటున్న ఇలాంటి సెంటర్లపై అలోపతి లేదా ఆయుష్ శాఖలు మ్యాజిక్ రెమిడి యాక్ట్ అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రఘు సైనిక్ స్కూల్‌లో పుస్తకాలు నిల్వ ఉన్న గదులు సీజ్

## - అఖిల భారతీయ విద్యార్థి పరిషత్

అనంతపురం మేజర్ న్యూస్ : నగరంలోని సంగమేశ్వర నగర్ లో ఉన్నటువంటి రఘు సైనిక్ స్కూల్ లో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలలో పుస్తకాల విక్రయం జరుగుతుండటంతో నాయకులు అక్కడికి వెళ్లి అడ్డుకొని DEOకి సమాచారం అందజేయడంతో పుస్తకాలు నిల్వ ఉన్న గదులను DEO కార్యాలయ సిబ్బంది నాగరాజు సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ABVP రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుమార్ రెడ్డి మాట్లాడుతూ అనంతపురం పట్టణంలో ఏ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి పుస్తకాలు విక్రయించిన ఆ విక్రయాన్ని అడ్డుకొని బట్టబయలు చేసి విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి అటువంటి విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ఆందోళనలు రాస్తారోకలు, నిర్వహిస్తామని అలుపెరుగని పోరాటం చేస్తామని తెలిపాడు. కార్యక్రమంలో నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విజయ్, హరి ప్రసాద్ నాయక్, మణిదీప్,లోకేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి...

## - ఏపీ ఎంఐపి పిడి బి.సుదర్శన్.



పుట్టపర్తి, మేజర్ న్యూస్: ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని ఏపీఎంఐపి పిడి సుదర్శన్ పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తిలోని రైతు సేవా కేంద్రంలో జిల్లాలోని డ్రిప్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. 2025-26 కు సంబంధించి ప్రభుత్వం 14 వేల హెక్టార్ల లక్ష్యం నిర్దేశించిందన్నారు. 2024-25 కు సంబంధించి 12,044 హెక్టార్లకు మంజూరైన డ్రిప్, స్ప్రింక్లర్ లకు సంబంధించి వివిధ దశలలో ఉన్న పెండింగ్ పనులు మైక్రో ఇరిగేషన్ కంపెనీలు,ఎంఐ ఏవోలు,ఎంఐ ఇంజనీర్లు, కంపెనీ ఎఫ్ఓ లు, డిసీఓలు,సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన పెండింగ్ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి శ్రీ సత్యసాయి జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని అన్ని కంపెనీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించి రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించి త్వరితగతిన పిఐఆర్ చేసి,వివో క్యులు వేయించాలన్నారు. ప్రభుత్వం రైతులకు అందించే సబ్సిడీ పోను మిగిలిన మొత్తానికి రైతుల వద్ద డీడీలు స్వీకరించాలని,ఇందులో కంపెనీ ప్రతినిధులు,ఎంఐ ఎఓలు అలసత్వం ప్రదర్శించరాదని, నిర్దేశిత లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని పిడి సుదర్శన్ అధికారులను ఆదేశించారు.

# యోగాతో ఎన్నో ప్రయోజనాలు

## హెడ్మాస్టర్ గౌర్తి వెంకట్ వెల్లడి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:యోగాను జీవనశైలిగా మలచుకుంటే అనేక ప్రయోజనాలున్నాయని రాయలసీమ ప్రజా సమాఖ్య అధ్యక్షులు, కక్కలపల్లి ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ గౌర్తి వెంకటస్వామి అన్నారు. యోగా విశిష్టతను బుధవారం సాయంత్రం ఆయన వివరించారు. త్వరలో పాఠశాలల్లో రోజు ఒక గంట యోగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ప్రాణాయామం, ఆసనాలు, ధ్యానం చేస్తే ఒత్తిడి ఉండదన్నారు. ప్రపంచ రికార్డులు తిరగరాసేలా ఏపిలో యోగా వేడుకలు జరిపిస్తున్నారన్నారు. యోగా కొన్ని ప్రాంతాలకో, కొంతమందికో పరిమితం కాకుండా అందరి జీవనశైలిలో భాగం కావాలన్నారు. ఒత్తిడిని తగ్గించేందుకు యోగా తప్పనిసరి అని పేర్కొన్నారు. ఈ నెల 21న విశాఖపట్నంలో ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు ఐదు లక్షల మందితో యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి మోదీ హాజరవుతారని వెల్లడించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు యోగా నిర్వహిస్తారన్నారు.

# మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా రవీంద్ర



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మారుమూల గ్రామ మైన సిరిగారిపల్లి చెందిన కోన రవీంద్ర గత 35 సంవత్సరాలుగా క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా... తెలుగుదేశం పార్టీ ఆశయ సాధనకు, పార్టీ పటిష్టతకు అందించిన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం ధర్మవరం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా ఎంపిక చేయడం హర్షనీయమని పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా కోన రవీంద్రను వారు అభినందించారు. తెలుగుదేశం పార్టీ అధికారం లో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పార్టీకి అండగా ఉంటూ, కార్యకర్తల సేవలను గుర్తించి వారికి రహదాన్నెత కల్పిస్తామని తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ప్రకటించారు. ఆ మేరకు సిరిగారిపల్లి చెందిన రవీంద్ర, గుడ్డం పల్లి చెందిన సాంబశివ లకు మార్కెట్ యా డైరెక్టర్లుగా పదవి అందించడం అభినం దనీయ మని తెలుగుదేశం నాయకులు తెలిపారు. గత 35 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి తన అందిస్తున్న సేవలను గుర్తించిన అధిష్టానం, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆశీస్సులతో తనకు లభించిన పదవికి వన్నె తెచ్చేలా కృషి చేస్తానని, అందరికీ అందుబాటులో ఉంటానని, పార్టీ పటిష్టత తనవంతు సేవలందిస్తానని కోన రవీంద్ర తెలిపారు.

# యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..

## - జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్..



**పుట్టపర్తి, మేజర్ న్యూస్:** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా ఈనెల 21న జిల్లా వ్యాప్తంగా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు జరిగే యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పక్కా ప్రణాళికలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం నుంచి అంతర్జాతీయ యోగా కార్యక్రమం నిర్వహణ, స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర,తల్లికి వందనం అంశాలపై జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తో కలిసి కలెక్టర్‌టిఎస్ చేతన్ జిల్లా అధికారులు, ఆర్డీవోలు, ఎంపిడివోలు, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, మెడికల్ ఆఫీసర్లు, ఆయుష్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర మాసోత్సవాలను నిర్వహిస్తోందనన్నారు.ఇందులో భాగంగా ఈ నెల 21న జిల్లా స్థాయి యోగా కార్యక్రమాన్ని హిందూపురం లోని ఎంజిఎం మైదానంలో నిర్వహిస్తున్నామన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా జరిగే యోగాంధ్ర కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేసి విజయవంతం చేయలన్నారు. ఇందుకు గాను ముందు రోజు అంటే శుక్రవారం యోగా జరిగే ప్రాంతాలను పరిశీలించి శానిటేషన్, తాగునీరులాంటి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను తప్పక ఆహ్వానించాలని తెలిపారు. అన్ని మండల, గ్రామ స్థాయి అధికారులు, ప్రత్యేకించి వైద్యశాఖలో వైద్యుల నుండి ఏఎన్ఎంల వరకు, ఐసిడిఎస్, డిఆర్డీఏ, మెప్మా, శాఖల వారీగా వారి పరిధిలో ఉన్న వారితో యోగా కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఎయిడెడ్ విద్యాసంస్థల్లో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, సిబ్బంది కూడా యోగ కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేయాల న్నారు. ప్రతి పౌరుని ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగ విశిష్టతను ప్రజలకు చాటి చెప్పేందుకు ఈ మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతోందనన్నారు. ఈ కార్యక్రమంతో పాటు యోగాంధ్ర కార్యక్రమాన్ని కూడా విడివిడిగా సంభందిత ఆప్ నందు అప్ లోడ్ విధిగా చేయాలన్నారు. తల్లికి వందనం : తల్లికి వందనంకు సంభందించి ఈకేవైసీ వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందులో నిర్లక్ష్యానికి తావు లేదన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, జడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, డిఆర్డీఏ, డ్వామా పీడీలు నరసయ్య, విజయ ప్రసాద్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రజక వృత్తి దారులకు రక్షణ కల్పించాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రజక వృత్తిదారులకు భద్రత కల్పించాలని, రజక శిరీష పై దాడి సిగ్గు చేటు అని రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి లింగమయ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సమాఖ్య ఆధ్వర్యంలో రజక శిరీష పై దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సి లింగమయ్య మాట్లాడు తూ... రాష్ట్రంలో రజకులపై రజక శిరీష అనేమహిళలపై నిన్నట రోజు కుప్పం నియోజకవర్గం నారాయణపురం గ్రామంలో అర్ధ చేసిన అప్పు 80 వేల రూపాయలు కట్టాలని రజక మహిళ శిరీషను చెట్టుకు కట్టేసి కొట్టడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించి దన్నారు. ఇలాంటి ఆకృత్యాలకు అంతే లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బంగారు భాష, రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు సి. నాగప్ప, గీత పని వాళ్ళ సంఘం జిల్లా కార్యదర్శి రఘు, రజక వృత్తిదారుల సమాఖ్య నగర అధ్యక్షులు టిసి భూషణ,గౌరవ అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, జిల్లా నాయకులు సి. రాజు, లక్ష్మనారాయణ, పాండు, మల్ రాయుడు, నాగరాజు, శీను, నరసింహులు, మారుతి వెంకటేశు మల్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన సిడిపివో



అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం అర్బన్ సిడిపిఓ పరిధిలోని నేతాజీ కాలనీ అంగన్వాడి సెంటర్ ని సిడిపిఓ ఎం అనురాధ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గర్భవతులు ,బాలింతలకు మరియు పిల్లలకు ఇచ్చే టేక్ హోమ్ రేషన్ సక్రమంగా తల్లులకు అందుతుందా లేదా అని తల్లులని అడిగి తెలుసుకున్నారు. ప్రీస్కూల్ పిల్లలకి ఇచ్చే ఆహార నాణ్యత పరిశీలించినారు. ప్రీస్కూల్ పిల్లలు యాక్టివ్ గా సమాధానాలు చెప్పి రైమ్స్ చెప్పినందుకు సిడిపిఓ అనురాధ సంతోషించినారు. అంగన్వాడి కేంద్రాలలో పెద్ద ఎత్తున చిన్నారులను చేర్పించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె రికార్డులను పరిశీలించారు. రికార్డుల నిర్వహణ అత్యంత పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు. కేంద్రానికి అందిన రేషన్ వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలన్నారు. అంగన్వాడీ టీచర్ జి నిర్మల హెల్పర్ సరోజమ్మ పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

## - ప్రభుత్వ పాఠశాలలో చేరిక



అనంతపురం, మేజర్ న్యూస్ : మంగళవారి కాలనీలో చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం మరియు 5 ప్లస్ పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే చేసి గవర్నమెంట్ స్కూల్ కు పంపించడం జరిగింది. అంగన్వాడి సెంటర్ నుంచి వెళ్లిన పిల్లలకు కూడా తల్లికి వందనం వర్తిస్తుంది. ఈనెల 28వ తేదీ లోపు గవర్నమెంట్ స్కూల్లో ఉన్న పిల్లలకు మరియు ఇప్పుడు అంగన్వాడి స్కూల్ నుంచి వెళ్లే పిల్లలకు తల్లికి వందనం వర్తిస్తుంది. ఈ విషయం ప్రతి ఒక్కరు గమనించి గవర్నమెంట్ స్కూల్లోని తమ పిల్లలను చేర్పించాలని చేర్పించాలని కోరుకుంటు న్నాము. గవర్నమెంట్ స్కూల్లో కూడా అన్ని సౌకర్యాలు భోజనం విద్య అన్ని సక్రమంగా ఉన్నాయి కనుక తమ పిల్లలను గవర్నమెంట్ స్కూల్ లోనే చేర్పించాలని ఈ ప్రోగ్రాం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఝాన్సీ లక్ష్మీబాయి నగరపాలక ప్రాథమిక పాఠశాల యొక్క హెచ్ ఎం కృష్ణమూర్తి గారు మరియు కృష్ణమూర్తి నాయుడు, అంగన్వాడీ కార్యకర్త జమున మరియు హెల్పర్ శ్యామల ఏఎన్ఎం గీత , మరియు రుక్మిణి, సౌజన్య, జయమ్మ, పద్మజ, సంధ్య, సింధు, కాసిం బీ, గాయత్రి హెల్పర్ శిరీష ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పకడ్బందీగా నర్సుల బదిలీల ప్రక్రియ

అనంతపురం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఉన్న నర్సులకు బదిలీల ప్రక్రియ అత్యంత పకడ్బందీగా నిర్వహిం చారు. బుధవారం నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రాంగణంలో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా బదిలీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఐదేళ్ల సర్వీసును పూర్తి చేసిన వారికి ఇతర ప్రాంతాలకు బదిలీ చేస్తూ ప్రక్రియను చేపట్టారు. అదేవిధంగా మూడేళ్ల సర్వీసు రిక్వెస్ట్ మరియు మెడికల్ గ్రౌండ్స్ లో భాగంగా ఉన్నవారికి ఆయా ప్రాంతాలకు బదిలీ చేశారు. ప్రధానంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన రీజినల్ డైరెక్టర్ నేతృత్వంలో బదిలీల ప్రక్రియ కొనసాగింది. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్పి పద్మ లత నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.



## నూతన తహసిల్దార్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి యువ నాయకులు...



రామగిరి మేజర్ న్యూస్: ఇటీవలే రామగిరి మండలం నూతన తాసిల్దారుగా రవి కుమార్ పదవీ బాధ్యతలు చేపట్టారు. నూతన తాసిల్దార్ రవికుమార్ ను రామగిరి మండల టిడిపి యువ నాయకులు బాధ్యతలు చేపట్టిన రవి కుమార్ కు పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి తెలుగుదేశం పార్టీ నాయకులు క్రాంతి, గంగిరెడ్డి, హనుమ హక్కులప్ప, వడ్డే నాగరాజు, గొల్ల అనిల్ కుమార్, చెర్లోపల్లి నాగేంద్ర, గొల్ల నారాయణ. తహసిల్దార్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

### – ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ నాగ మద్దయ్య



ధర్మవరం మేజర్ న్యూస్: సారాయి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి అందరూ కృషిచేయాలని అనంతపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ నాగమద్దయ్య సూచించారు. బుధవారం ధర్మవరం ప్రొహిబిషన్అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయాన్ని ఆయనతోపాటు అనంతపురం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీరామ్ ఆకస్మికంగా తనిఖీచేశారు. కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. పెండింగ్ సారా కేసులోని ముద్దాయిలను త్వరగా అరెస్టు చేయాలని వారు సీఐ చంద్రమణిని ఆదేశించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నవోదయం 2.0లో భాగంగా ధర్మవరం ప్రొహిబిషన్అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలలో సాయిరహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి అందరూ కృషిచేయాలన్నారు. మద్యంషాపులలో ఎమ్మార్పీ ధరలకే మద్యం అమ్మేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఎక్సైజ్ శాఖ సీఐ చంద్రమణి, ఎస్ఐ చాంద్ బాషా, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు

## ప్రమాదంలో గాయపడిన దంపతులను పరామర్శించిన ఎమ్మెల్యే



రామగిరి మేజర్ న్యూస్: రామగిరి మండలం, కలికివాండ్లపల్లి గ్రామానికి చెందిన భార్యా భర్తలైన ఎనుముల ముసలప్ప, ఎనుముల ముత్యాలమ్మ దంపతులు గత వారంలో దాదులూరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి అనంతపురం నగరంలోని సవీర హాస్పిటల్ నందు చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ బుధవారం వెళ్లి పరామర్శించి వైద్యులతో వారి ఆరోగ్య పరిస్థితిపై చర్చించి మెరుగైన వైద్యాన్ని అందించాలని సూచించారు. అధైర్య పడవద్దని కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## టింబక్టు కలెక్టివ్ ఆధ్వర్యంలో లీగల్ క్యాంప్...



రామగిరి మేజర్ న్యూస్: టింబక్టు కలేక్టివ్ సహకారంతో ప్రతిభా వికలాంగుల సొసైటీ ఆధ్వర్యంలో లీగల్ క్యాంపును బుధవారం పీఆర్ కొట్టాల గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళాలు వికలాంగులు పాల్గొనడం జరిగింది .ఈ సమావేశంలో వికలాంగుల చట్టాలు మేనరిక వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి, సమాజంలో వికలాంగులు పడుతున్న బాధలు గురించి సంఘం సభ్యులు అవగాహనా నాటికను చేయడం జరిగింది .ఈ సమావేశానికి సుమారు 50 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ గణేష్ అసోసియేట్ డోమినిన్ ప్రతిభ సోసైటీ డైరెక్టర్ మధు మిలిత సిబ్బంది పాల్గొన్నారు.

## యోగా మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుంది...

రామగిరి మేజర్ న్యూస్: దేశవ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు చాలా ఘనంగా జరుగుతున్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం రామగిరి మండలంలోని కేజీ కుంట ప్రాథమిక పాఠశాలలో రాబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం



సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు యోగ అభ్యాసం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యోగా చేయడం వల్ల విద్యార్థులకు కలిగే లాభాలను వివరించడం జరిగింది. ఏకాగ్రత, శరీర దృఢత్వం కలుగుతాయని పాఠశాల ఉపాధ్యాయుడు అన్నం అరవిందు విద్యార్థులకు వివరించాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి హేమలత, అంగన్ వాడి టీచర్ ప్రమీలమ్మ , నిర్మల, కుళ్లాయమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

### తల్లి, చెల్లికి న్యాయం చేయలేని వ్యక్తి..

## తల్లికి వందనం గురించి మాట్లాడుతున్నాడు

**-చెన్నేకొత్తపల్లి మోడల్ స్కూల్లో విద్యా మిత్ర కిట్లు పంపిణీ**
**-తల్లికి వందనం గురించి మాట్లాడే**
**అర్హత వైసీపీ నాయకులకు లేదన్న సునీత**



**చెన్నేకొత్తపల్లి :మేజర్త న్యూస్** తల్లీ, చెల్లికి న్యాయం చేయకుండా బాధపెట్టిన వ్యక్తి తల్లికి వందనం గురించి మాట్లాడుతున్నారని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర పాఠశాల కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యే సునీతకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే సునీత విద్యార్థులకు సర్వేపల్లి రాధకృష్ణన్ విద్యా మిత్ర కిట్లు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ చదువుకు పెద్దపీట వేస్తున్నారన్నారు. నాణ్యమైన విద్య కానుక కిట్లు కూడా అందిస్తున్నామని.. పిల్లలందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలల్లో ఏ సమస్యలు ఉన్నా పరిష్కరించేందుకు మేము ముందుంటామని.. ఎక్కడైనా నిర్లక్ష్యం కనిపిస్తే మాత్రం చర్యలు తప్పవన్నారు...

**తల్లికి వందనం గురించి మాట్లాడే అర్హత మీకు లేదు**

సూపర్ సిక్స్ పథకాల అమలుతో వైసీపీ నేతలు ఏంచేయాలో దిక్కుతోచక నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారని వైసీపీ నాయకులపై ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లికి వందనం పథకం ద్వారా తల్లుల ఖాతాల్లో నగదు జమకావటంతో విమర్శలు చేసిన నాయకులు ఇప్పుడు మొహం ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు.కనీసం తల్లికి కూడా గౌరవం ఇవ్వలేని జగన్ రెడ్డి నేడు తల్లికి వందనం గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు.. వైసీపీ హయాంలో ఈ పథకం కోసం కేవలం రూ. 5 వేల కోట్లు ఖర్చు పెడితే.. కూటమి ప్రభుత్వం రూ. 10 వేల కోట్లు మేర ఖర్చు చేస్తోందన్నారు. ఇలా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుంటే ప్రజల్లో ప్రభుత్వానికి ఎక్కడ మంచి పేరు వస్తోందోనన్న ఆందోళన వైసీపీ నాయకుల్లో కనిపిస్తోందని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఇప్పటికీ మీ కుట్ర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.

## డ్రిప్పు, స్ప్రింక్లర్స్ పంపిణీ..

**- అసిస్టెంట్ ఉద్యాన శాఖ అధికారి భరత్**



**రామగిరి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా డ్రిప్పు మరియు స్ప్రింక్లర్ కావలసిన రైతులు బుధవారం నుండి రైతు సేవా కేంద్రాల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొన వచ్చును అని రామగిరి అసిస్టెంట్ ఉద్యాన శాఖ అధికారి భరత్ తెలియజేశారు. ఆయన మాట్లాడుతూడ్రిప్పు, స్ప్రింక్లర్స్ కావలసినవారు రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించాలని తెలిపారు. అలాగే ఈ సంవత్సరం ఎస్సీ ఎస్టీ రైతులకు పట్టాదారు పాసు పుస్తకము నందు 5 ఎకరముల వరకు ఎస్సీ ఎస్టీ రైతులకు పట్టాదారు పాసు పుస్తకము నందు 5 ఎకరముల వరకు 100% సబ్సిడీ, పట్టాదారు పాస్ పుస్తకం లో 10 ఎకరాల వరకు ఉన్న ఇతర రైతులకు 90% సబ్సిడీతో10 ఎకరముల పైన ఉన్న రైతులకు 50% సబ్సిడీ సబ్సిడీ, ప్రకారంగాను మరియు 100% సబ్సిడీ, పట్టాదారు పాస్ పుస్తకం లో 10 ఎకరాల వరకు ఉన్న ఇతర 10 ఎకరముల పైన ఉన్న రైతులకు 50% సబ్సిడీ సబ్సిడీ, ప్రకారంగాను మరియు స్ప్రింక్లర్స్ కావలసిన రైతులు అన్ని కులాల వారికి 50% సబ్సిడీతో, పంపిణీ చేయబడునని , అలాగే రైతులు నెట్ బ్యాంకింగ్ ద్వారా డీడీలు సబ్మిట్ చేయాలని అసిస్టెంట్ ఉద్యాన శాఖ అధికారి భరత్ రైతులకు తెలియజేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల కల్పన మంత్రి ధ్యేయం

### – బీటీ రోడ్ నిర్మాణానికి భూమిపూజలో హరీష్ బాబు

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం ప్రభుత్వాసుపత్రిలో ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలను అందించేందుకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో నూతనంగా నిర్మించబోయే బ్లాక్‌టాప్ (బీటీ) రోడ్ పనులకు బుధవారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పాల్గొని బీటీ రోడ్డు భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ఆసుపత్రిలో రోజుకు వేలాది మంది రోగులు వస్తుండగా, రోడ్డు సదుపాయం వర్షాకాలంలో అత్యంత దయనీయ స్థితిలో ఉండటం వల్ల రోగులు, వారి బంధువులు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజల విజ్ఞప్తి మేరకు, మంత్రి వెంటనే స్పందించి బీటీ రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. మంత్రి మార్గదర్శకతలో ధర్మవరం ప్రభుత్వాసుపత్రిని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను కూడా అమలు చేయడాని కి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్, డాక్టర్లు, ఇతర



వైద్య సిబ్బంది, ప్రభుత్వానికి, మంత్రి సత్య కుమార్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ధర్మవరం ప్రజల ఆరోగ్య భద్రత కోసం తీసుకుంటున్న ఈ చర్యలు ప్రజల నుండి ప్రశంసలు రావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ మాధవి, వైద్య సిబ్బంది, బిల్లే శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవా నరేష్ యాదవ్ మృతదేహానికి నివాళులర్పించిన ఎంపీ బీకే

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని మల్లాపల్లి పంచాయతీ లో గల ఏం. కొత్తపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యదర్శి దేవా నరసింహప్ప అన్న నారాయణస్వామి కుమారుడు నరేష్ యాదవ్ (36) బోరు దగ్గర ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా విషయం తెలుసుకున్న హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారధి మరియు బీకే పార్థసారథి అల్లుడు శశిభూషణ్ పటేల్ పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర రాయల్, మనోహర్, శ్రీనివాసులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలను పరిష్కరించడానికే 'పల్లెనిద్ర' : ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ

**అమరాపురం మేజర్ న్యూస్ :** ప్రజల సమస్య పరిష్కరించడానికి పల్లెనిద్ర కార్యక్ర మాన్ని చేపట్టినట్లు ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు అన్నారు. మంగళవారం అమరాపురం మండల పరిధిలోని వి అగ్రహారం గ్రామంలో నిర్వహించిన 'పల్లెనిద్ర' కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని ప్రజల సమస్య లను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పాదయాత్ర చేస్తూ ప్రతిఒక్కరినీ పలకరిస్తూ.. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా?.. అధికారులు అందుబాటులో ఉంటు న్నారా?.. అని అడిగితెలుసుకున్నారు. ఈసందర్భంగా తాగునీరు, డ్రైనేజీ, వీధిదీపాలు, పెన్షన్లు, రేషన్‌కార్డుల వంటి సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని గ్రామ స్థులకు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు హామీ ఇచ్చారు. రాత్రి వరకు ప్రజాసమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామంలోనే బుధవారం ఉదయం 6:30 గం"నిమిషాల వరకు ఉండడం జరిగింది. ఎమ్మెల్యే , మాజీ ఎమ్మెల్సీ, సామాన్యుడిలా పల్లెనిద్ర కార్యక్రమంలో ప్రజల వద్దకే వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకోవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ



నాయకులు మండల కన్వీనర్ గణేష్, మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప, మాజీ జెడ్పిటిసి కె నరసింహమూర్తి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వ్యాపారవేత్త మారుతి ప్రసాద్, నియోజకవర్గం అధ్యక్షుడు జయకుమార్, మాజీ ఎంపీపీలు కృష్ణమూర్తి, మీనాక్షి రామిరెడ్డి, కేవెన్ఎం శివ కుమార్ యాదవ్, డీలర్ల సంఘం అధ్యక్షుడు బంగారు పాళ్యా తిప్పే స్వామి, మంజునాథ్ యాదవ్, మీసేవ నిరంజన్, నాగావనహళ్లి మంజునాథ్, మంజు తారక్, రఘు అనంతరం అధికారులు తాసిల్దార్ లక్ష్మీనరసింహం, ఎంపీడీవో రామారావు, ఏపీవో శివన్న, అన్ని శాఖల సచివాలయ సిబ్బంది , సర్పంచులు, ఎంపీటీసీలు, డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు, పూర్వ విద్యార్థి విద్యా సామాగ్రి పంపిణీ



పరిగి మేజర్ న్యూస్:మండల పరిధిలోని నేతులపల్లి గ్రామంలో ప్రధానోపాధ్యా యులుగా పనిచేస్తున్నటువంటి మహం తి పూర్వ విద్యార్థి విజయలక్ష్మి రవీంద్ర చెళ్ళకెర విద్యార్థులకు బుధవారం సంవత్సరానికి సరిపడే రాత పుస్తక ములు పలకలు పెన్నులు పెన్సిళ్లు బలపములను అందించారు. వారికి పాఠశాల ఎస్ఎంసి కమిటీ తరపున ఉపాధ్యాయుల తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు . ప్రధానోపాధ్యాయులు మహంతి మాట్లాడుతూ సేవాభావములను ప్రతి ఒక్కరు అలవరించుకోవాలన్నారు.

## పరిసరాల పరిశుభ్రత సామాజిక బాధ్యత - ప్రవీణ్ రెడ్డి



పరిగి మేజర్ న్యూస్: ప్రజలు వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమో పరిసరాల పరిశుభ్రత అంతే ముఖ్యమని తెలుగుదేశం తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి మండల పరిధిలోని పెద్దిరెడ్డిపల్లిలో బుధవారం ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. పెద్దిరెడ్డిపల్లి మండల పరిషత్ పాఠశాల దగ్గర అపరిశుభ్రంగా కలుపు మొక్కలు ఏపుగా పెరిగిపోవడంతో విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందనీ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రవీణ్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లారు బీసీ సంక్షేమ శాఖ సవితమ్మ ఆదేశాల మేరకు ఏపుగా పెరిగిన కలుపు మొక్కలను చెత్తాచెదారాన్ని జెసిబి తో తొలగించారు. ఈ కార్యక్రమంలో జూలా రెడ్డి, శివ హరికుమార్ బిఆర్ అశోక్ సిద్దారెడ్డి వీరేంద్ర వినోద్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు బియ్యం బస్తాలు అందజేసిన ఎమ్మెల్యే కందికుంట



కదిరి రూరల్, మేజర్ న్యూస్: పట్టణ సమీపంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్ నందు బుధవారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చేతుల మీదుగా మాజీ సర్పంచ్ ఊరాతి చంద్ర, పివిఆర్ గణేష్ ఆధ్వర్యంలో 50 కుటుంబాల నిరుపేదలకు 50 కిలోల బస్తా చొప్పున పంపిణీ చేశారు. నిరుపేదలకు అండగా నిలుస్తున్న మాజీ సర్పంచ్ కు, పివిఆర్ గణేష్ కి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ కన్వీనర్ చెన్నకేశవులు, నల్లచెరువు మండల కన్వీనర్ రాజశేఖర్, నాయకులు మనో హర్, జయచంద్ర, ఆదిరెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ నాయక్, సద్ద జయ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## డ్రిప్పు, స్ప్రింక్లర్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

### - ఏవో రవీంద్ర

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : డ్రిప్పు, స్ప్రింక్ లర్లు ఏర్పాటుకు ఆసక్తి కలిగిన మండల రైతాంగం స్థానిక రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి రవీంద్ర తెలిపారు. 2025-26 ఆర్థి సంవత్సరానికి సంబంధించి ఏపీ ఎంఐసి ప్రాజెక్టు ద్వారా, ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజె క్టు ద్వారా రైతులకు అవసరమైన డ్రిప్పు లు, స్ప్రింక్లర్లు సబ్సిడీ ధరలపై అందివ్వడం జరుగుతుందని, ఆసక్తి కలిగిన రైతులు తమ పొలానికి సంబంధించిన వన్ బి, ఎఫ్ఎంబి స్కెచ్, పొలం చెక్కు బంది, ఆధార్, బ్యాంకు పుస్తకాల జిరాక్సులు, కరెంట్ బిల్లు ల దరఖాస్తుతో పాటు అందివాలన్నారు. ఎస్సీ ఎస్టీ రైతు లు కులం సర్టిఫికెట్ జత చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ రైతులకు ఐదు ఎకరాల వరకు 100 శాతం సబ్సిడీ పైన, 10 ఎకరాలు ఉన్న ఇతర రైతులకు 90 శాతం సబ్సిడీ పైన, పది ఎకరాల కన్నా ఎక్కువ ఉన్న రైతులకు 50 శాతం సబ్సిడీ పై పరికరాలు అందివ్వడం జరుగుతుందన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం

నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా పునర్నిర్మాణం చేపడుతున్న శ్రీరామాలయ ఆలయ అభివృద్ధికి మండల కేంద్రానికి చెందిన కనిమిరెడ్డి రామ కృష్ణారెడ్డి, ప్రసూనాంబ కుమారుడు కనిమిరెడ్డి ప్రహ్లాద రెడ్డి తన వంతు సేవ గా విరాళంగా 50,116లు గ్రామ పెద్దలకు అందజేశారు. ఆలయ అభివృద్ధికి విరా ళం అందించిన దాత ప్రహ్లాద రెడ్డిని గ్రామ పెద్దలు సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో దశరథ నాయుడు, నగేష్, రామాంజి, ఎం రామాంజి, ఓబులప్ప, వేమయ్య, లక్ష్మీ నారాయణ, వెంకట రమణ, కృష్ణమూర్తి పాల్గొన్నారు.



## చదువులో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రోత్సహిద్దాం

### పాఠ్యపుస్తకాల పంపిణీలో ఎమ్మెల్యే కాలవ



రాయదుర్గం, మేజర్ న్యూస్: ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యనభ్యసి స్తూ, ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను మనవంతుగా ప్రోత్సాహం అందిద్దామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం ద్వారా అందజేస్తున్న పాఠ్యపుస్తకాలను ఆయన బుధవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిభా వంతులు సమాజానికి ఉపయోగపడేలా వారి చదువులు కొనసాగడానికి తమవంతు సహాయ సహకారాలు అందజేయాలని దాతలకు పిలుపునిచ్చారు. అనంతరం మంచిమార్కులతో ప్రతిభ చాటిన విద్యార్థులను ఆయన సన్మానించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు పసుపులేటి రాజు, పద్మశాలి రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళు పురుషోత్తం, చేనేత కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ టంకశాల హనుమంతు, కౌన్సిలర్ ప్రశాంతి, మాజీ కౌన్సిలర్ బండి భారతి, లెక్చరర్లు పి. నగేష్ కె. వీరేష్ తదితర అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న టీడీపీ నాయకులు..

హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక మున్సిపాలిటీ పరిధిలో శ్రీకంఠపురానికి చెందిన మాజీ కౌన్సిలర్ గంగప్ప సతీమణి గంగమ్మ ఇటీవల స్వర్గస్తులైనారు. ఆ కుటుంబం ఇబ్బందులకు గురవుతున్న దృష్ట్యా కురుబ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పరిమళ 5000/-, 8 వ వార్డ్ కౌన్సిలర్ గిరి 5000/-ఆర్థిక సహాయం అందించి మనో ధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా సాగునీటి సంఘం వెంకటేశులు, టీడీపీ నాయకులు గంగాధర్, మూర్తి, ఆటో మూర్తి, ఎర్రబాబు, మాజీ కౌన్సిలర్ గంగప్ప కుటుంబానికి పరామర్శించారు.



## విద్యార్థులకు యోగా శిక్షణ

### - యోగా సాధనతో ఆరోగ్యం, ఆహ్లాదం

### - ఉషోదయ బాలాజీ పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి



హిందూపురం కల్చరల్ మేజర్ న్యూస్ : పట్టణం లోని ఉషోదయ బాలాజీ విద్యాలయ ఉన్నత పాఠశాలలో యోగా వారోత్సవాలలో భాగం గా విద్యార్థులచే యోగాసనాలు కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ యోగాసనాలను విద్యార్థులకు నేర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, హెచ్ఎం రవీంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు యోగా అభ్యసనం చేయడం వలన విద్యార్థులు విద్యలో చురుకుదనం ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. యోగాసనాలను ప్రతి ఒక్కరు నిత్యజీవితంలో దైనందిక కార్య క్రమంగా చేస్తూ పోవాలన్నారు. యోగాసనాలతో విద్యార్థులలో చురుకుదనం విద్య పట్ల ఆసక్తి మక్కువ పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఏఓ అరుణకుమారి, ఉపాధ్యాయులు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులతో సమావేశం

లేపాక్షి, మేజర్ న్యూస్ : మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల తో బుధవారం స్థానిక ఎంఈఓ కార్యాలయం నందు ఎంఈఓ లు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులను ఉద్దేశించి ఎంఈఓ లు నాగరాజు కుల్లాయప్ప లు మాట్లాడుతూ యోగాంధ్ర, తల్లికి వందనం, మధ్యాహ్న భోజన పథకం వంటి వాటిపై ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం కు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని సూచించారు. మండలంలో నూతనంగా తిలక్ నగర్, మైదుగోళం లలో రెండు ఉన్నత పాఠశాలలు, 13 మోడల్ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎంఆర్సి కార్యాలయ సిబ్బంది పాల్గొన్న వారిలో ఉన్నారు.



# శత జయంతి వేడుకలకు 6 హెలిప్యాడ్‌లను ఏర్పాటు చేయాలి..

## – కలెక్టర్ టిఎస్ చేతన్..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా 6 హెలిప్యాడ్ లను సిద్ధం చేయాలని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. ఈ ఏడాది నవంబర్ 23న జరిగే శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుకలకు ప్రముఖులు, అత్యంత ప్రముఖులు వచ్చే అవకాశం ఉన్నందున హెలిప్యాడ్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ ఏడాది నవంబర్ 23న జరిగే శత జయంతి వేడుకల సందర్భంగా చేపట్టవలసిన చర్యలపై బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, శ్రీ సత్య సాయి ట్రస్ట్ ప్రతినిధులతో కలసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పి రత్న , జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయసారథి తదితరులు పాల్గొన్నారు. ముందుగా కేటాయించిన విధుల పురోగతిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ అప్పగించిన విధులను అధికారులందరూ సంయుక్తం గా పనిచేసి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలన్నారు. భక్తులకు ఇబ్బంది లేకుండా తాత్కాలిక వసతి ఏర్పా ట్లు, తాగునీరు, తాత్కాలిక టాయిలెట్స్, వాహనాల పార్కింగ్ లాంటి ఏర్పాట్లు చేయాలన్నారు. రైల్వే స్టేషన్ సమీపంలో తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్, పోలీస్ బందోబస్తు, రవాణా సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, పట్టణ సుందరీకరణతో పాటు చిత్రావతి నది సుందరీకరణ, భద్రతా చర్యలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టిని సారించి బాధ్య తాయుతంగా విధులు నిర్వర్తించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. చిత్రావతి నది, కమ్మవారి పల్లి, కప్పలబండ, ఎంఎస్ఎంఈ పాయింట్స్ వద్ద బారికేడింగ్, భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. అలాగే వివిధ మార్గాలను, పాయింట్స్ ను భక్తులకు తెలిసే విధంగా శైనేజెస్ ను ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని పాయింట్స్ వద్ద మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని డిఎంహెచ్ఓ ను ఆదేశించారు. బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్క అధికారి చిత్తశుద్ధితో పనిచేసి ఈ పండుగను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, డిఆర్డీఏ, డ్వామ పీడిలు నరసయ్య, విజయ ప్రసాద్, డిఎంహెచ్ఓ ఫిరోజ్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీని అభివృద్ధి చేయడమే లక్ష్యం

### – టీ టైం విత్ ఎమ్మెల్యే కార్యక్రమం

### – పలు వార్డులను పరిశీలించిన ఎమ్మెల్యే రాజు, అధికారులు



మడకశిర, మేజర్ న్యూస్: మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా పనిచేయాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మున్సిపల్ అధికారులకు సూచించారు. స్థానిక పట్టణంలోని బుధవారం టీ టైం విత్ ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మున్సిపల్ అధికారులతో కలిసి పట్టణంలో పలు వార్డులలో పర్యటించి, ప్రజల నుండి సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా 4.17 వ వార్డులలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలపై ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డ్రైనేజీ సమస్యను పరిష్కరించే విధంగా తగు చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం పట్టణంలో ఆయన కాలినడకన తిరుగుతూ, ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. అనంతరం రాజీవ్ గాంధీ సర్కిల్ వద్ద ఉన్న. కూరగాయల మార్కెట్ ను ఆయన సందర్శించి, వ్యాపారస్తులతో కాసేపు ముచ్చటించారు. వ్యాపారస్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కమిషనర్ కు ఆయన సూచించారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తమవద్దకు నేరుగా వచ్చి సమస్యలు తెలుసుకోవడం, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఆరాతీయడంపై పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## పాంచజన్య పాఠశాలలో ప్రతిభా విద్యార్థులకు పురస్కారాలు



హిందూపురం కల్చరల్ మేజర్ న్యూస్ :- హిందూపురం పట్టణం స్థానిక పాంచజన్య పాఠశాలలో బుధవారం 10 వ తరగతి లో 570 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలను అందజేసే కార్యక్రమమునకు ఆత్మీయ అతిథులుగా హిందూపురం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, హిందూపురం మున్సిపల్ చైర్మన్ డీ ఇ రమేష్ , హిందూపురం విద్యాశాఖ అధికారి గంగప్ప ,మున్సిపల్ కౌన్సిలర్ ఇర్షాద్ విచ్చేసి విద్యార్థులకు వారి అమూల్యమైన సందేశాలను తెలియజేశారు. పాఠశాల అధ్యక్షులు పీ ఎస్ శ్రీనివాసులు మాట్లాడుతూ పాఠశాలలో ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్థిక సహాయం పై చదువులకు కూడా కొనసాగుతుందన్నారు. రాబోయే విద్యా సంవత్సరానికి కూడా 570 పైగా మార్కులు సాధించే విద్యార్థులకు పాఠశాల తరపున నగదు పురస్కారం 10,000 ఉంటుందని భరోసా ఇచ్చారు. వెన్నెల, కావ్యశ్రీ, బృంద, యశశ్విని, ప్రణమ్య వజ్రం, మహమ్మద్ ముస్కాన్, మహిత్ కుమార్, పంచముఖేష్, భువన, అర్ఫాఖానం, సోమశేఖర్, పద్మ పూజిత, ముజసిం, లక్ష్మి చందన, 14 మందికి ప్రోత్సాహక నగదు బహుమతులను విశిష్ట అతిథుల చేతుల మీదుగా అందజేసినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డీ ఎస్ నంద కుమార్ గారు, హెడ్మాస్టర్ గాయత్రి , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ భాస్కర్ , సూపరింటెండెంట్ విజయాంద్ర, ఏ హెచ్ లు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రాజాక్, ఉపాధ్యాయు బృందం 9 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## తుమ్మలలో క్వారీ పనులకు మద్దతు తెలిపిన ప్రజలు

### – ఆర్డీవో ముందు తుమ్మల ప్రజలు హర్షం

### – క్వారీతో ఉపాధి కల్పిస్తా..

### క్వారీ యజమాని ఎంజి ఆదినారాయణ

అమడగూరు ,మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లాలో అమడగూరు కరువు మండలం గా మారింది. తుమ్మల గ్రామ పంచాయతీ పరిధిలోని జవకల గ్రామ సమీపంలో అడవి ప్రాంతంలో క్వారీ పనులకు ఆ ప్రాంత ప్రజలు సంపూ ర్ణ మద్దతు తెలిపారు. బుధవారం కదిరి ఆర్డీవో వి వి ఎస్ శర్మ ఆధ్వర్యంలో తుమ్మల గ్రామంలో క్వారీపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రజాభిప్రాయ కార్య క్రమంలో తుమ్మల గ్రామం నుంచి 16 పల్లెల నుంచి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. క్వారీపై మాకు ఎలాంటి అభ్యంతరం లేదని ప్రజలు ఆర్డిఓ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నియమించిన పర్యావరణ పరిరక్షణ వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు ముందు తుమ్మల గ్రామ ప్రజలు మాకు ఎలాంటి ఇబ్బందులు లేవని మాకు కరువు ప్రాంతమైన మా గ్రామానికి క్వారీ రావడం ఎంతో సంతోషకర మని ప్రజలు ముక్త కంఠంతో స్వాగతం పలికారు. అనంతరం క్వారీ యజమాని ఎంజి ఆదినారాయణ మాట్లాడుతూ అమడగూరు మండలం ఎంతో మంచి మండలం అని అందులో తుమ్మల పంచాయతీ గ్రామ ప్రజలు సహకారంతో ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషి చేస్తానన్నారు. అంతేకాకుండా తుమ్మల పంచాయతీ లో వంద మంది పైగా నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తాన న్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. తహసీల్దార్ రామనాథ్ రెడ్డి మాట్లాడుతూ అమడగూరు మండల ప్రజలు చాలా నిజాయతీ పరులని ప్రజల సంక్షేమం కోసం ఎంత కృషి చేస్తానన్నారు. అనంతరం ఆర్డీవో వివిఎస్ శర్మ , తాసిల్దార్ రామ్నాథ్ రెడ్డి , పర్యావరణ పరిరక్షణ రాష్ట్ర నాయకులు క్వారీ పనులను ప్రారంభించారు. అనంతరం ప్రజల స్వచ్ఛందంగా క్వారీ పనుల్లో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో సర్పంచులు లక్ష్మీ నరసమ్మ, ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, వీఆర్వో హరి, తుమ్మల, కొట్టువారిపల్లి గ్రామ పంచాయతీ ప్రజలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు

## "సూర్య" కథనానికి స్పందన

## నిర్లక్ష్యపు వైద్యంపై విచారణ కమిటీ నియామకం

### – రెండు రోజులలో నివేదిక అందించాలని ఆదేశం

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో జరిగిన ఘటనకు సంబంధించి నేటి దినపత్రిక సూర్య లో బుధవారం ప్రచురితమైన "పొట్టన పెట్టుకున్నారు" కథనానికి అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా జరిగిన మొత్తం వ్యవహారానికి సంబంధించి సమగ్ర నివేదికను రెండు రోజులలో సమర్పించాలని ఆదేశించారు. నివేదికను అందించేందుకు ప్రత్యేక కమిటీని నియమించారు. కమిటీ సభ్యులుగా ప్రముఖ ఎమర్జెన్సీ మెడిసిన్ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు, జనరల్ మెడిసిన్ వైద్యాధికారి డాక్టర్ భీమసేన ఆచారి లను నియమిస్తూ ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పెద్ద ఎత్తున చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వీటికి సంబంధించి సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికార యంత్రాంగం తెలిపారు.


సూర్య
అనంతపురము శ్రీ సత్యసాయి
పొట్టన పెట్టుకున్నారు..

# మంత్రి పాదయాత్రకు రంగం సిద్ధం

**-22, 23 తేదీలలో ప్రతి గడపకు కార్యక్రమం**

**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఏడాది నిండుతున్న సందర్భంగా, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మరోసారి ధర్మవరం పట్టణ పాదయాత్ర ద్వారా ప్రజలను నేరుగా కలుసుకోవాలని నిర్ణయించారు. ఈ నెల 22, 23 తేదీల్లో ఆయన ధర్మవరం పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో విస్తృత పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు నేతృత్వంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్డీఏ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాదయాత్రకు సంబంధించిన కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ పాదయాత్ర ప్రధానంగా పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు, మౌలిక వసతుల లోపాలు, శుభ్రత, రోడ్లు, మురుగు కాల్వలు, డ్రైనేజీ, మెడికల్ సదుపాయాలు తదితర అంశాలను స్వయంగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవడం లక్ష్యంగా ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. అలాగే గత సంవత్సరం కాలంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల అభిప్రాయాలను నేరుగా తెలుసుకోవడం, వారి అవసరాలను గ్రహించడం, తద్వారా రాబోయే రోజుల్లో మరింత సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగేందుకు



మార్గరేఖలు రూపొందించడం ఈ పాదయాత్ర ఉద్దేశమని హరీష్ బాబు తెలిపారు. పట్టణంలోని ప్రతీ వీధిని సందర్శిస్తూ, ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ, సమస్యలు విని వెంటనే స్పందించే తత్వాన్ని ప్రతిబింబించేలా ఈ పాదయాత్ర జరుగునుందని పేర్కొన్నారు. ఇది ఒకటి కేవలం పాదయాత్ర మాత్రమే కాకుండా, ప్రజల పాలనలో భాగస్వామ్యం కలిగే ప్రజా సంభాషణ వేదికగా మారనుంది. ప్రతి గడపకు ప్రభుత్వం %-% ప్రతి వ్యక్తికి అభివృద్ధి అనే లక్ష్యంతో జరగనున్న ఈ పాదయాత్రకు బీజేపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ముఖ్యంగా పట్టణ ప్రజలు విస్తృతంగా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా హరీష్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, మండలాల అధ్యక్షులు, బిజెపి సీనియర్ నాయకులు, నాయకులు, బిజెపి మోర్చా నాయకులు, నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల అభీష్టం మేరకే గ్రామ,మండల కమిటీల ఎన్నిక

**-పార్టీ కమిటీల ఎంపికతో తెదేపాని మరెంత బలోపేతం చేద్దాం**
**- ధర్మవరం మండల ఎన్నికల పరిశీలకులు పురుషోత్తం గౌడ్**

**ధర్మవరం మేజర్ న్యూస్:** కార్యకర్తల అభీష్టం మేరకే తెలుగుదేశంపార్టీ గ్రామ,మండల స్థాయి ఎన్నికల ప్రక్రియ జరుగుతుందని తలుపుల మండల పార్టీ ఎన్నికల పరిశీలకులు శ్రీశైలంపురుషోత్తం గౌడ్ అన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఆయన తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో తెదేపా ఎన్నికల ప్రక్రియపై మండల,గ్రామ స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షులు ముబారక్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా పార్టీ ఎన్నికల పరిశీలకులు పురుషోత్తంగౌడ్ మాట్లాడుతూ,గతం కంటే భిన్నంగా పార్టీ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుందని కార్యకర్తల అభిప్రాయంతో పాటు కుటుంబసాధికారిక సారధుల(కె ఎస్ ఎస్) అభిప్రాయాలను పార్టీ పరిగణలోకి తీసుకుంటుందని,ఒక్క పదవికి ఎంతమందైనా నామినేషన్ వేయవచ్చునని తుది నిర్ణయం రాష్ట్ర పార్టీ దేనని ఆయన అన్నారు. అదేవిధంగా గ్రామ మండల ఎన్నికల ప్రక్రియ కోసం రాష్ట్ర పార్టీ ఐవీఆర్ఎస్ ద్వారా మండలంలో గల తెలుగుదేశంపార్టీ కార్యకర్తల అభిప్రాయాలను, కుటుంబ సాధికారిక సారధుల అభిప్రాయాలను తెలుసుకుంటారని, వీటిని అన్నింటినీ క్రోడీకరించుకొని పార్టీ కమిటీల ఎన్నిక జరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశించిన



షెడ్యూల్ ప్రకారము గ్రామ,మండల స్థాయి కమిటీల ఎన్నిక ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని అన్ని విభాగాల పదవులకు వచ్చినటువంటి నామినేషన్ల అన్నింటిని కదిరి శాసనసభ్యులు కందికుంటవెంకట ప్రసాద్ ద్వారా జిల్లా కమిటీకి నివేదించడం జరుగుతుందన్నారు. అనంతరం రాష్ట్ర పార్టీకి పంపడం జరుగుతుందని ఆయన అన్నారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపునిచ్చి తెదేపాలో వారికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. పార్టీలోపదవులు పొందని వారు నిరాశకు గురి కాకుండా పార్టీని బలోపేతం చేసే విధంగా ముందుకు వెళ్లాలని పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇష్టపడి.. కష్టపడి చదవండి

**టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదవాలని అప్పుడే క్రమ శిక్షణతో కూడిన విద్య వస్తుందని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల మండలంలోని బూదిలి



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అలాగే కూటమి ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు చేపట్టిన సర్వేపల్లి రాధాకృష్ణన్ పాఠశాల కిట్ పాఠ్య పుస్తకాలు, వర్క్ మరియు నోట్ పుస్తకాలు, యూనిఫామ్, స్కూల్ బ్యాగ్, బూట్లు మరియు సాక్సులను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, ఉత్తమరెడ్డి, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, టీడీపీ నాయకులు నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్, మాజీ కన్వీనర్ సోమశేఖర్, ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, వేణు రాయల్, జనసేన సంతోష్ కుమార్, లక్ష్మీపతి, విక్రమ్ గౌడ్, భూపాల్ రెడ్డి, రోహిత్, మురళి, ఈశ్వర్, సుభహాన్, బొబ్బిలి రామ్మోహన్, హరి, శేషు, వెంకటేష్, బాలాజీ, రామచంద్ర, రవి శంకర్, నటరాజ్, బ్రహ్మయ్య, మరియు బూదిలి గ్రామ పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో టిడిపి యువ నాయకుడు దేవా నరేష్ యాదవ్ మృతి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని మల్లాపల్లి పంచాయతీలో గల ఏం.కొత్తపల్లి గ్రామానికి చెందిన టీడీపీ యువ నాయకుడు, యువ రైతు దేవా నరేష్ యాదవ్ (36) కరెంట్ షాక్ తో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది, ఏ ఎస్ ఐ షేక్షావలి తెలిపిన వివరాల మేరకు కొత్తపల్లి గ్రామానికి చెందిన దేవా నరేష్ యాదవ్ ఇంటి సమీపంలోని తన పొలంలోని వ్యవసాయ మోటార్ వద్ద ఫీజు చెడిపోవడంతో మరమ్మతులు చేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందన్నారు. ఉదయం మోటారు ఆన్ చేయడానికి వెళ్లి ఎంతసేపటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలించారు. అయితే చివరకు బోరు మోటార్ వద్ద పడి వుండగా గమనించారు. అప్పటికే చేతులకు విద్యుత్ వైర్లు తగిలి గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందన్నారు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తండ్రి నారాయణస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, మృత దేహానికి పోస్టుమార్టం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ ఐ షేక్షావలి తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన ధర్మవరపు రమేష్..



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు బుధవారం రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కురుబ నవకాంత్ కు తెలుగుదేశం నాయకులు ధర్మవరపు రమేష్ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా ధర్మవరపు రమేష్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కోసం పని చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కొత్తూరు మోడల్ ప్రైమరీ పాఠశాలలో పుస్తకాల పంపిణి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** నూతన మోడల్ ప్రైమరీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు డేగావత్ రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ సూచనల మేరకు పుస్తక పంపిణీ కార్యక్రమాన్ని కొత్తూరు మోడల్ ప్రైమరీ పాఠశాలలో ఘనంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఉపాధ్యాయులందరు కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతు ప్రతి ఒక్కరూ కష్టపడి, ఇష్టపడి చదివితే ఉన్నత స్థాయిని చేరవచ్చని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అలివేలమ్మ, రామాంజనేయులు, శివాశిని బాయి, ఎస్ఎంసి చైర్మన్ గోవిందప్ప, వైస్ చైర్మన్ ఈశ్వర్, ఎంపీటీసీ నరసింహులు, నాగన్న, వెంకటేశులు, ఎక్స్ సర్పంచ్ వెంకటేశులు, రామంజి, మాజీ డీలర్ గోవిందప్ప, నరసింహులు, డీలర్ పాతన్నా నరసింహులు, వెంకటేశులు, ఈరన్న, వన్నూరు స్వామి, క్రిష్టప్ప వెంకటేశులు, చిత్తయ్య, మారెన్న, ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహులు, ఆనిమేటర్ శ్రీనివాసులు, సీనియర్ నాయకులు అంగడి రామంజి, బొమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయాధికారిని కలిసిన కొర్రకోడు టీడీపీ నాయకులు..



**కూడేరు మేజర్ న్యూస్:-** మండల పరిధిలోని కొర్రకోడు గ్రామ టీడీపీ నాయకులు మరియు రైతులు కొత్తగా వచ్చిన అగ్రికల్చర్ ఆఫీసర్ శుభకర్ ని కలిసి శాలువాలు పూలమాలలతో సన్మానించారు.వ్యవసాయ అధికారిని కలిసిన సందర్భంలో వారు తమ సమస్యలను,సూచనలను తెలియజేయడానికి వచ్చామని సాధారణంగా రైతులు వ్యవసాయ సంబంధిత సమస్యలు, పంటల సాగు, ఎరువులు, పురుగుమందులు, లేదా ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించి వారిని వ్యవసాయంలో నష్టపోకుండా వ్యవసాయ మెలకువలు తెలపాలని కోరారు.అలాగేరైతులు తమ పంటలకు సంబంధించిన సమస్యలు, తెగుళ్ళు, వ్యాధులు లేదా ఇతర సమస్యల గురించి వ్యవసాయ అధికారుల నుండి సలహాలు అడిగితే వారికి మార్గదర్శకత్వం చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈడిగ రామ్మోహన్, వడ్డే ప్రశాంత్, నల్లప్ప నాయుడు ఏకల, దాసరి బుదిగిమ్మ, ఈడిగ ఆంజనేయులు, ఆర్కే లోకేష్, నందీశ్వర్ మరియు అగ్రికల్చర్ అసిస్టెంట్లు చిన్నా,రాజు నాయక్ పాల్గొన్నారు.



## విద్యార్థి నాయకులపై దాడులా? సిగ్గు.. సిగ్గు..

- దాడులు చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి..
- ఏఐఎస్ఎఫ్ నాయకులను విడుదల చేయాలి..
- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుళాయిస్వామి డిమాండ్..
- అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీ అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడ శ్రీ చైతన్య కళాశాల వద్ద శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు పై పోలీసులు దాడి చేయడం సిగ్గు సిగ్గు. తక్షణమే అరెస్టు కాబడిన నాయకులను విడుదల చేయడంతో పాటు విచక్షణ రహితం గా దాడులకు పాల్పడిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కార్యదర్శి కుల్లాయి స్వామి డిమాండ్ చేశారు. బుధవారం అనంతపురం అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్న ప్రజా ప్రతినిధులే ఈ కార్పొరేట్ విద్యాసంస్థలను నడుపుతున్నారని, వారి ప్రోద్బలంతో పోలీసులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో విద్యార్థి నాయకులపై దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. విజయవాడలో విద్యార్థులపై దాడికి పాల్పడిన ఎస్సై శంకర్ కానిస్టేబుల్ వీరులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మంజునాథ్ ఉమా మహేష్, కోశాధికారి నాని, నాయకులు పవన్ ఆనంద్ సాయికుమార్ కార్తీక్ యశ్వంత్ బాబ్జాన్ రూపేష్ సోమేష్ ప్రశాంత్ దిలీప్ అక్బర్ సోమేష్, తౌకిర్ మెహది పాల్గొన్నారు.

## నిరుద్యోగ భృతి హామీ అమలు కోసం పోరాటం

### - ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్‌కుమార్



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: నిరుద్యోగ భృతి ఇస్తామని యువతకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సిపిఐ కార్యాల యంలో ఏఐవైఎఫ్ నాయకులు గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ...ఒక్క అనంతపురం జిల్లాలోనే 7 లక్షల 24 వేల 16 మంది ఉన్నారంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ సమస్య ఏ రకంగా ఉందో ప్రభుత్వాలు ఆలోచిం చాలన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు నెలకి రూ. 3 వేలు చొప్పున నిరుద్యోగ భృతి చెల్లిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరుద్యోగ యువతకి ఎన్నికల ముందు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో సుమారు 3.20 లక్షల ఖాళీలు ఉన్నట్లు లెక్కలు చెబుతున్న ఖాళీ పోస్టులపై శ్వేతపత్రం విడుదలచేసే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఎప్పుడు భర్తీ చేస్తారో తెలియక కోటి ఆశలతో ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు పోరాడితేనే భవిత అని రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి ఏఐవైఎఫ్ పిలుపు నిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కోట్రేష్, కోశాధికారి శ్రీనివాస్, జిల్లా ఉపా అధ్యక్షులు దేవ, కుళ్ళాయిస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి ధనుంజయ్, నగర నాయకులు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తల్లుల ఖాతాల్లోకి నిధులు..

## చంద్రబాబు పవన్ సవిత ఫోటోలకు పాలాభిషేకాలు...



పరిగి మేజర్ న్యూస్:పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం పీ. నరసాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో తల్లికి వందనం తల్లుల ఖాతాలో పడినందుకు బుధవారం తల్లిదండ్రులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మన మంత్రి వర్యులు సవితమ్మ చిత్రపటాలకు పాలభిశేఖం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కన్వీనర్ కె గోవిందప్ప, తిరుమలేష్ ఎక్స్ మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి, హౌస్ కట్ట ప్రెసిడెంట్ , ఉప్పర కృష్ణప్ప పంచాయతీ బూత్ కన్వీనర్లు, సభ్యులు పంచాయతీ గ్రామ కమిటీ సభ్యులునాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ గురుకుల పాఠశాలలను పెంచి ఎస్సీ పేద విద్యార్థులకు సీట్లు కేటాయించాలి

### - డిసిఓకు దళిత సంఘాల విజ్ఞప్తి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో అంబేద్కర్ గురుకుల పాఠశాలను మరిన్ని పెంచి... ప్రవేశ పరీక్ష రాసిన ఎస్సీ విద్యార్థులందరికీ సీట్లు కేటాయింపు చేయాలని జిల్లా దళిత సంఘాల నాయకులు ఉమ్మడి అనంతపురం జిల్లా డిసిఒ కే జయలక్ష్మి కి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ప్రవేశ పరీక్షలు రాసిన విద్యార్థులకు ... మార్కులు, ర్యాంకు తక్కువ వచ్చిన విద్యార్థులకు ఇతర జిల్లాల్లో సీట్లు కేటాయింపు చేయడం వల్ల... వారి తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థులను చూసి వచ్చేందుకు వెళ్లాలంటే దూర ప్రయాణాలు చేయాల్సి వస్తుందని తల్లిదండ్రులు ఆందోళన పడుతున్నారన్నారు. అనంతపురం జిల్లాలో గత అనేక సంవత్సరాలుగా సెట్టూరు మండలంలోని ములకలేడులో , యాడికి మండలంలో అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో ఏర్పాటుకు ప్రతిపా దనలు పంపుతున్నా.... పాఠశాలలో ప్రారంభానికి అనుమతులు రావడం లేదన్నారు. అనంతపురం జిల్లాలో ఎస్సీ మాదిగ విద్యార్థులు అత్యధికంగా ఉన్నారని, ఈ విద్యార్థులందరూ ఎక్కువగా అంబేద్కర్ గురుకుల పాఠశాలలపై ఆధారపడి చదువుతున్నారని, సీట్లు పరిమిత సంఖ్యలో ఉండడంతో ఇప్పటికే జిల్లా కార్యాలయం, ప్రజా ప్రతినిధుల చుట్టూ తల్లిదండ్రులు తమ పిల్లల సీట్ల కోసం కాళ్లు అరిగేలా తిరుగుతున్నారని,పేద విద్యార్థులకు , తల్లిదండ్రులు లేని విద్యార్థులకు మెరిట్ లేకుండా గురుకుల పాఠశాలలో సీట్లు కేటాయింపులు చేసి... మాదిగ విద్యార్థులకు చదువుకునేందుకు అవకాశం కల్పించాలని వారు డిసిఒను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ,ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు ప్రసాద్, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బందారు చంద్ర, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు ఆనంద్, మల్లేష్, స్వేరోస్ రవి, ఎమ్మార్పీఎస్ రామంజి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ బలోపేతం కోసం కృషి చేస్తా

### - రాష్ట్ర గిరిజన విభాగం జాయింట్ సెక్రటరీ డి. కుల్లాయి నాయక్



నల్లమాడ ,మేజర్ న్యూస్ : వైఎస్సార్ సీపీ రాష్ట్ర గిరిజన విభాగం జాయింట్ సెక్రటరీగా నల్లమాడ గ్రామ పంచాయతీ పరిధి లోని అరవవాండ్లపల్లి తండాకు చెందిన దుంగావత్ కుల్లాయి నాయక్ ను ఎంపిక చేయడం పట్ల మండల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు. కుల్లాయి నాయక్ 2001 నుంచి రాజకీయ రంగ ప్రవేశం చేసి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో నల్లమాడ పంచాయతీ లోని ఎంపీటీసీగా గెలుపొందారు. అప్పటి నుంచి ఇప్పటివరకు అనేక హోదాల్లో పనిచేయడం, కాంగ్రెస్ పార్టీ నుంచి వైఎస్ఆర్ సిపి పార్టీ వరకు బలోపేతం చేసి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పదవులు చేపట్టి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగింది. వైఎస్సార్సీపీ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ గెలుపే ధ్యేయంగా గ్రామస్థాయిలో నాయకులు, కార్యకర్తల తో సమన్వయం చేసుకుని గ్రామాల్లో పర్యటించి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు విజయమే లక్ష్యంగా పని చేయడం జరిగింది. అంతేకాకుండా మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నియోజకవర్గాల అబ్జర్వర్ గా, మండల కన్వీనర్, ఎస్టీ సెల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడి గా, జిల్లా స్టీరింగ్ కమిటీ మెంబర్ గా అనేక పదవుల ను చేపట్టారు. నాయకులు, కార్యకర్తలు కలుపుగోలుతనం చేత అధిష్టానం కష్టపడే వారిని గుర్తించి పదవులకు ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగంగానే నల్లమాడ మండలంలో కుల్లాయి నాయక్ తో పాటు గోపేపల్లి డి. రమేష్ నాయక్ , ముక్తాపురం జగన్మోహన్ రెడ్డిల కు స్థానం కల్పించడం తో పార్టీ రాబోయే ఎన్నికల్లో విజయం కోసం నాయకులు, కార్యకర్తలతో కలిసి పని చేయడం జరుగుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలుపే ధ్యేయంగా గ్రామాల్లో పర్యటించి పార్టీకి పూర్వ వైభవం తీసుకు రావడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నే పలువురు నాయకులు వైఎస్సార్సీపీ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి పోర కల రమణ, మండల ఉపాధ్యక్షుడు, మాజీ కన్వీనర్ సూర్యనారాయణ , మండల కన్వీనర్ ఆదినారాయణ రెడ్డి, వెంకట్ రెడ్డి, నాగరాజు నాయుడు, నాయకులు పూలమాలవేసి అభినందనలు తెలియజేశారు. పార్టీ అధిష్టానం ఎంతో నమ్మకంతో ఈ పదవులకు ఎంపిక చేయడం పట్ల పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా కృషి చేస్తామని అదే విధంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, మాజీ శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, కేశవరెడ్డి లకు, తన ఎంపికకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సమస్యల పరిష్కారం దిశగా సర్వసభ్య సమావేశం



తాడిమర్రి ,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని బుధవారం ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ భువనేశ్వర్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రస్తుతం మండలంలో నెలకొన్న సమస్యలపై సమావేశం నిర్వహించారు ఇందులో భాగంగా మండలంలో రైతు భరోసా తల్లికి వందనం వాటిపై సమావేశం నిర్వహించగా వైకాపా అభిమానులు ప్రతినిధులు తల్లికి వందనం అర్హులైన వారందరికీ అందడం లేదని అందులో రైతులకు ఉన్న భూమి కంటే ఆన్లైన్లో రెవెన్యూ రికార్డుల ప్రకారం ఎక్కువగా చూపుతున్నందున తల్లికి వందనం కి వారు అనర్హులుగా ఎంపికయ్యారని అందువల్ల భూమి తక్కువగా ఉండి తల్లికి వందనం అర్హులైన వారికి అందరికీ తల్లికి వందనం మొత్తాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు నినదించారు . ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా సర్పంచుల అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్, తెదేపా మండల కన్వీనర్ కూచి రాము తల్లికి వందనం అనేది ప్రతి ఒక్కరికి అందించాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని అందులో భాగంగానే ప్రతి ఒక్కరికి అందించాలని విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అయితే గ్రత ప్రభుత్వ తప్పిదంతోనే ఈ రీ సర్వే చేయడం వల్ల ప్రతి రైతు ఇబ్బందులు పడుతున్నారని అయితే రెండు ఎకరాలు ఉన్నవారికి 327 ఎకరాలు రావడం అదే విధంగా 10 ఎకరాలు ఉన్నవారికి నాలుగెకరాల రావ డం ఇందులో చాలా అస్తవ్యస్తంగా రి సర్వే ఫలితంగా రైతుల భూములు ఆన్లైన్లో రికార్డ్ అయ్యాయని ఈ రీసర్వేని చేసిన ఘనత వైకాపా ప్రభుత్వనకే చెందుతుంది అని అందువల్లనే తల్లికి వందనం అందరూ అందుకోలేక ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తల్లికి వందనం అనర్హుల జాబితాలో పేర్లు ఉండి వారికి భూమి ఎక్కువగా ఉన్నది అని ధ్రువీకరించిన వారికి వారు వారి యొక్క సంబంధిత పత్రాలు భూమి పాసుబుక్కులు ఒక ధ్రువీకరణ పత్రం తీసుకొని వస్తే వారికి యథార్థంగా కచ్చితంగా ఎంత భూమి ఉంటే అంత ధ్రువీకరణ పత్రం ద్వారా అందిస్తామని ఇవన్నీ తీసుకొని వెళ్లి సచివాలయంలో సమర్పిస్తే వారు గ్రీవెన్స్ రైజ్ చేసి వారికి మల్ల తల్లికి వందనం అమౌంట్ పడే విధంగా చర్యలు తీసుకుంటారని అదేవిధంగా రైతు భరోసా అర్హులైన వారందరికీ అందే విధంగా వ్యవసాయ అధికారితో మాట్లాడి అందరికి అదేవిధంగా చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారావు మండల విద్యాధికారి కృష్ణమోహన్ వివిధ శాఖల అధికారులు జెడ్పిటిసిలు ఎంపీటీసీలు సర్పంచులు హాజరయ్యారు.

## అత్యాచారం చేసిన కేసులో నిందితుడు అరెస్టు

గుమ్మగట్ట ,మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండలము, పూలకుంట గ్రామానికి చెందిన 17 ఏళ్ల బాలికను పెండ్లి చేసుకొంటాను అని మాయమాటలు చెప్పి నమ్మించి అత్యాచారం చేసిన కేసులో నిందితుడు వద్దే సురేష్ ను గుమ్మగట్ట పోలీసులు అరెస్టు చేశారు. లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ పోక్సో కింద పోలీసులు కేసు నమోదు చేయడమైనది.

## టీడీపీ ఎన్నికల పరిశీలకులుగా బోరు రమణ



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:సింగనమల, కదిరి నియోజకవర్గాల తెలుగుదేశం పార్టీ ఎన్నికల పరిశీలకులుగా మండల పరిధి లోని గౌరాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు బోరు రమణ నియమితులైనట్లు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయని ఆయన తెలిపారు. తనకు ఈ అవకాశాన్ని కల్పించిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు ఆయన తెలియజేశారు.

## 6,7 వ తరగతుల్లో మిగిలిన సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 6,7 వ తరగతుల్లో మిగిలిన సీట్ల అడ్మిషన్ల కోసం ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కోఆర్డినేటర్ కే జయలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుంచే ఆయా పాఠశాలల్లో ఈ ధరఖాస్తులు స్వీకరిస్తారని,ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు జిల్లా కేంద్రాల్లో ఈ నెల 25వ తేదీ (25 జూన్ 2025 )పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్సి, ఎస్టీ, బీసీ వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డిసిఓ తెలిపారు.

## పదోన్నతి పొందిన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని అచ్చామియాపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడిగా పదోన్నతి పొందిన గౌస్ లాజం కు గ్రామస్తులు ఘన సన్మానం నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఇస్మాయిల్,అబుల్ , వెంకటేష్,హరి, తదితరులు మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ పలు సామాజిక సేవా కార్యక్రమాలు పాల్గొంటూ ప్రజల మన్ననలు పొందుతున్న ఉపాధ్యాయులు గౌస్ లాజం ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతి పొందడం అభినందనీయమని కొనియాడారు. సందర్భంగా ఆయనను ఘన సన్మానిస్తూ.. మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలను, యూనిఫాం, విద్యార్థులకు పంపిణీ చేసి, పాఠశాల ఆవరణలో పూల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గౌస్ లాజం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి, ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

## అనంతలో పర్యటిస్తున్న జాతీయస్థాయి పర్యవేక్షణ కమిటీ..

### డ్వామా కార్యాలయంలో జిల్లా స్థాయి అధికారులతో సమావేశం..

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : జాతీయస్థాయి పర్యవేక్షణ కమిటీ అనంత జిల్లాలో పర్యటిస్తోంది. కమిటీ సభ్యులు నవనీత్ దాస్, డాక్టర్ సి ఎస్ వెంకటేశ్వరన్ బుధవారం జిల్లాస్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జెడి, హౌసింగ్ పిడి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, ఇరిగేషన్ ఎస్ఈ, ఐసిడిఎస్, డిఆర్డిఏ పిడి, సెరికల్చర్, ఫిషరీస్, గ్రౌండ్ వాటర్ డిడిలు, అటవీ శాఖ డిఎఫ్ఓ ఇతర అధికారులు పాల్గొన్నారు. డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ సలీం భాష ఉపాధి నిధుల ద్వారా అమలవుతున్న పనుల వివరాలను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమన్వయ అధికారులచే క్షేత్రస్థాయిలో అమలవుతున్న పనుల వివరాలను సమీక్షించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఈనెల 19వ తేదీ నుండి 21వ తేదీ వరకు బృంద సభ్యులు ఎంపిక చేయబడిన యల్లనూరు మండలం చింతకాయమంద, మాల గుండ్ల గ్రామపంచాయతీలు, అనంతపురం రూరల్ కందుకూరు గ్రామపంచాయతీలలో పర్యటించి ఉపాధి నిధులతో అమలవుతున్న పనులు, వాటి యొక్క ప్రయోజనాలను నేరుగా లబ్ధిదారులతో చర్చించి సంబంధిత అధికారులచే ఖర్చు వివరాలు రికార్డులు పరిశీలించనున్నారు. జాతీయ పర్యవేక్షణ కమిటీ బృంద సభ్యులు పర్యటన నేపథ్యంలో జిల్లాస్థాయి అధికారులు సభ్యులకు తగిన సమాచారం అందజేయాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశించారు.



## హెచ్చెల్సీ మరమ్మతు పనులు నెలాఖరులోగా పూర్తి చేయాలి



రాయదుర్గం, మేజర్ న్యూస్: హెచ్చెల్సీ మరమ్మత్తు పనులు వేగవంతం చేసి, నీటి విడుదలకు ముందే ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హెచ్చెల్సీ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని తన స్వగృహంలో బుధవారం ఆయన హెచ్చెల్సీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రుతుపవనాల ప్రభావంతో తుంగభద్ర ప్రాజెక్టుకు ముందే నీరు చేరుతున్నందున జూలై నెల మొదటివారంలోనే కాలవలకు నీటి విడుదలకు యంత్రాంగం సన్నద్ధమవుతోందని తెలిపారు. కావున ప్రధాన కాలువ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న అండర్ టన్నెల్ బ్రిడ్జి, లైనింగ్ పనుల పురోగతిపై ఆరా తీశారు. పనులు ఆలస్యం అయితే నీటి విడుదల సరాఫరాకు ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. కావున విద్యుత్ కాంతి తో రేయింబవళ్లు పనులు కొనసాగించాలని ఆదేశించారు. కాలవలకు ఎలాంటి గండ్లు పడకూడదని, తద్వారా నీరు వృధా కావడం, రైతులు ఇబ్బందులకు గురికావడం జరగరాదని, ప్రభుత్వం రూ.35 కోట్లు మంజూరు చేసి, యుద్ధ ప్రాతిపాదికన మరమ్మత్తు పనులు ప్రారంభించిన విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్చెల్సీ ఈఈ పార్థసారథి, డీఈ దివాకర్ రెడ్డి, జేఈ అల్తాఫ్ పాల్గొన్నారు.

**యోగాతో ఆరోగ్య పరిరక్షణ:**

సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు యోగా ఎంతో ఉపక్రమిస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. స్థానిక మార్కెట్ యార్డు సమావేశ భవనంలో బుధవారం ఆయన యోగా విశిష్టత గురించి వివరించారు. ఈనెల 21న విశాఖపట్టణంలో ఐదు లక్షల మందితో నిర్వహిస్తున్న సామూహిక యోగా వేడుకల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి పాల్గొననున్నట్లు తెలియజేశారు. పట్టణంలో కూడా నిర్వహించే యోగా వేడుకలను అందరూ విజయవంతం చేయాలని ఆయనన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ హనుమంతరెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షులు పసుపులేటి రాజు, మండల కన్వీనర్ హనుమంతు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ గాజుల వెంకటేశులు, మాజీ కౌన్సిలర్లు పొరాళ పురుషోత్తం, టంకశాల హనుమంతు, మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి, రూరల్ సీఐ వెంకటరమణ, మండల విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల అధ్యాపకులు పాల్గొన్నారు.

## కార్మికులకు పెండింగ్లో ఉన్న ఏడు నెలల జీతాలు చెల్లించాలి

### – ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ డిమాండ్



హిందూపురం మేజర్ న్యూస్: – కార్మికులకు పెండింగ్లో ఉన్న ఏడు నెలల జీతాలను చెల్లించాలని పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కి గొల్లపల్లి రిజర్వాయర్ వాటర్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ గొల్లపల్లి నుండి హిందూపురం కు వాటర్ సప్లై నాలుగు పంప్ హౌస్లా నందు పనిచేస్తున్న 25 మంది గొల్లపల్లి రిజర్వాయర్ వాటర్ వర్కర్స్ కు పెండింగ్ లో ఉన్న ఏడు నెలల వేతనాలు చెల్లించాలని, ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఈ కార్మికులను ఆప్కాస్ విధానంలో తీసుకుని రెగ్యులర్గా జీతాలు అందించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, మున్సిపల్ డి ఈ దస్తగిరి కి విన్నవించారు. తమ పిల్లల చదువు కోసం ఫీజులు కూడా కట్టలేని స్థితిలో తామున్నామని, వెంటనే పెండింగ్ జీతాలు చెల్లించాలని, ఈనెల 24వ తేదీ నుండి గొల్లపల్లి వాటర్ వర్కర్స్ నీళు బందు చేసి సమ్మెలోకి పోతామని గత కమిషనర్ కి తెలియజేశామని అయితే అధికారులు మార్పు చెందడంతో తాత్కాలికంగా సమ్మె వాయిదా వేయటం జరిగింది. పది రోజుల్లోపు జీతాలు కార్మికులకు చెల్లించకపోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని కార్మికులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి, గొల్లపల్లి రిజర్వాయర్ వాటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు రమేష్,హరి, ఓబులేసు, మంజు, ఉమేష్, చంద్రశేఖర్, లోకేష్, లక్ష్మణ్, రాజశేఖర్ రెడ్డి,తబ్జుల్ బాషా, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## కరువు జిల్లాలో ఫీజులు నియంత్రించాలి..

### – డిఇఓ ఆఫీస్ వద్ద విద్యార్థి జేఏసీ నేతలు ధర్నా

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : కరవు జిల్లాలో కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అడ్డుకట్ట వేయాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ అధ్యక్షులు అమర్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద విద్యార్థి జేఏసీ మెరుపు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యను వ్యాపారం చేస్తున్న ప్రజాప్రతినిధులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థలు అయిన నారాయణ, కేశవరెడ్డి, ఎస్సార్, చైతన్య, భాష్యం, ఏరా, మాంటిసోరి గ్లోబల్, హెచ్ పి ఎస్ తదితర విద్యాసంస్థలు పుస్తకాల పేరుతో 9 వేల నుంచి 19 వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారని డిఈఓ ప్రసాద్ బాబు పుస్తకాల పేరు తో రుజువు చూపించారు. కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల కోసం సి బ్యాచ్, ఏం బ్యాచ్, టెక్నో ఐపీఎల్, ఒలంపియాడ్, స్పార్క్, ఐఐటి, లెర్నింగ్ ఇంటర్నేషనల్ వంటి పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్ లలో విద్యార్థులు ఆడుకోవడానికి మైదానం కూడా లేదన్నారు. ఐదారు అంతస్తుల బిల్డింగ్ లలో విద్యాసంస్థలు నడపడం చట్ట వ్యతిరేకమని ఏమైనా విద్యార్థులకు జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని డిఈఓ ను ప్రశ్నించారు. డిఈఓ స్పందిస్తూ విద్యార్థి జేఏసీ నేతలు ఏవైతే సమస్యలు, ఫిర్యాదులు తమ దృష్టికి తెచ్చారని, నిబంధన పాటించని కార్పొరేట్, ప్రైవేట్ స్కూళ్ల పైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీమ జిల్లాల అధ్యక్షులు ఉత్తన్న, అమర్ యాదవ్, గంగరాజు జిల్లా నేతలు విజయ్, రాజేష్, పోలాడు నరేష్, పార్థు, రమణ, రామాచారి, భరత్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# మా గ్రామంలో బెల్ట్ షాపులు ఎత్తివేయాలి

## – ముదిరెడ్డిపల్లి గ్రామస్తులు ఏకగ్రీవ తీర్మానం

హిందూపురం మేజర్ న్యూస్: మున్సిపల్ పరిధిలోని ముదిరెడ్డిపల్లి గ్రామంలో బెల్ట్ షాపులు ఎత్తివేయాలని గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈసందర్భంగా ముదిరెడ్డిపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమల తో పాటు చేనేత పరిశ్రమను నమ్ముకొని కుటుంబ జీవనాలు సాగిస్తున్నారు. ప్రతి ఒక్కరు కష్టపడి పని చేస్తూ ఎంతో ప్రశాంతంగా ఉన్న గ్రామంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వీధి వీధికి బెల్ట్ షాపులు( అనధికారిక మద్యం షాపులు) వెలిశాయి. గుడి,బడి, సచివాలయాలు అన్న తేడా లేకుండా ఎక్కడ బడితే అక్కడ బెల్ట్ షాపులు వెలిశాయి. మద్యం ప్రియులు విచ్చలవిడిగా తాగి మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో పాటు ద్విచక్ర వాహనాల్లో అతివేగంగా డ్రైవింగ్ చేస్తున్నడంతో ప్రమాదాల జరిగేఅవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇటు ఎక్సైజ్ అధికారులు కానీ అట పోలీసులు గాని ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ముద్దిరెడ్డి పల్లి లో బెల్ట్ షాపులు అరికట్టడానికి సమావేశం ఏర్పాటు చేశామని కోరుతూ ఓ ఆటోలో మైక్ ద్వారా ప్రచారం నిర్వహించారు. స్థానిక చౌడేశ్వరి దేవాలయం కమ్యూనిటీ హాల్ లో గ్రామస్తులు సమావేశం ఏర్పాటు చేసి బెల్ట్



షాపులు అరికట్టడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఉండడంతో గ్రామస్తులకు తీవ్ర అసౌకర్యానికి గురి చేస్తుందని అభిప్రాయపడ్డారు. చౌడేశ్వరి దేవాలయం ప్రక్కన ఓ చిల్లర అంగడి లో అక్రమంగా మద్యం అమ్ముతున్నారన్న విషయం తెలుసుకున్న గ్రామస్తులు దుకాణం వద్దకు వెళ్లి మద్యం అమ్మకాలు నిలిపివేయాలని సూచించారు. గ్రామంలో ఎక్కడ బెల్ట్ షాపులు ఉండకూడదని వాటిని అరికట్టి గ్రామంలో ప్రశాంత వాతావరణం తీసుకురావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, బండారు బాలాజీ ,బండారు శేషు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## జేఎన్టీయూఏ ఫలితాలు విడుదల

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలో ఏప్రిల్, మే నెలలలో నిర్వహించిన పరీక్షలు బీ. టెక్ నాలుగవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్ 20), (ఆర్ 19), (ఆర్ 15) సప్లిమెంటరీ ఫలితాలు, బీ. ఫార్మసీ ఒకటవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్ 23), (ఆర్ 19), (ఆర్ 15) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య ఆదేశాలతో విడుదల చేసినట్లు డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య వి. నాగ ప్రసాద్ నాయుడు, కంట్రోలర్ ఆఫ్ ఎక్సామినేషన్ ఆచార్య ఎ.పి. శివ కుమార్, అడిషినల్ కంట్రోలర్స్ ఆచార్య జి.శంకర్ శేఖర్ రాజు, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ఎం. అంకారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా ఫలితాల కోసం జేఎన్టీయూఏ వెబ్ సైట్ను సంప్రదించాలని తెలిపారు.

## పల్లెనిద్రలో స్మశాన వాటిక స్థల పరిశీలనకు ఎమ్మెల్యే ఆదేశం

అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వి అగ్రహారం గ్రామం నందు మంగళవారం రాత్రి నుండి బుధవారం ఉదయం 6:30 నిమిషాల వరకు స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామానికి స్మశాన వాటిక స్థలం పై గ్రామస్తులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించగా తక్షణమే ఎమ్మెల్యే స్పందిస్తూ తాసిల్దార్ లక్ష్మీనరసింహం కు ఆదేశించారు. బుధవారం తన రెవిన్యూ సిబ్బందితో తాసిల్దార్ క్షేత్రస్థాయిలో ప్రభుత్వ భూమి పై రికార్డు ఆధారంగా ఆరా తీయగా సర్వేనెంబర్ 360-3బి నందు 3.25 సెంట్లు గల స్థలం రికార్డు మేరకు స్మశాన వాటికకు స్థల పరిశీలన చేయడం జరిగిందని తాసిల్దార్ లక్ష్మీనరసింహం ఓ ప్రకటనలో తెలిపారు.

## ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతు కుటుంబాలను ఆదుకోవాలి

### ఏపీ జిల్లా కౌలు రైతు సంఘం డిమాండ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్** : రాష్ట్ర వ్యాప్తంగా ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతు కుటుంబాలను ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి అన్ని విధాలుగా ఆదుకోవాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సురేష్, వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో గాంధీ విగ్రహం వద్ద ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఏపీ జిల్లా కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పొగాకు, మిర్చి, పత్తి పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లేక రైతులు అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు మద్దతు ధర లేక, పెట్టుబడులకు పెట్టిన అప్పులు తీర్చలేక రెండు రోజుల క్రితం గుంటూరు జిల్లా పల్నాడు మండలంలో కౌలు రైతులు కొండయ్య, గోపాలరావు, ఆదినారాయణ పురుగు మందు తాగి, ఉరి వేసుకుని




ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమన్నారు. గిట్టుబాటు ధరల కోసం రైతాంగం ఆందోళన చేస్తున్న కేంద్ర ప్రభుత్వం లో కనీస స్పందన లేదని వాపోయారు. ఇటీవల కేంద్ర మంత్రి ఇచ్చిన ప్రకటనలో నిర్దిష్టమైన హామీ లేదని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని బహిరంగ మార్కెట్లో వ్యాపారులు అమలు చేయడం లేదని గుర్తు చేశారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు రూ. 10లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, వారి పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ కౌలు రైతు సంఘం మండల నాయకులు అశ్వత్థ, సుంకన్న, ధనుంజయ బజారు సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గోనుగుంట్ల అనుచరుడు అరవిందరెడ్డిపై దాడి..

### – తీవ్రగాయాలై అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అరవిందరెడ్డి

ధర్మవరం మేజర్ న్యూస్: ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అనుచరుడు చిగిచెర్ల అరవిందరెడ్డి పరిటాల శ్రీరామ్ అనుచరులు దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. చిగిచెర్ల అరవిందరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...పరిటాలశ్రీరామ్ అనుచరుడు వెంకటేష్ యాదవ్ అలియాస్ వెంకియాదవ్ తనతో సన్నిహితంగా ఉంటూ బుధవారం పెనుకొండలో పనిఉందని నమ్మబలికి నాకారులో పోదాం అన్న వినకుండా వెంకి కారులో నన్ను తీసుకెళ్లి చెన్నేకొత్తపల్లి జాతీయ రహదారి వద్ద దాబాలోకి టీ తాగడానికి తీసుకెళ్లాడు. అక్కడ ఎన్‌ఎస్పు, దామాజుపల్లిగ్రామాలకు చెందిన పరిటాలశ్రీరామ్ అనుచరులు దుబ్బ, నాగరాజు,పులితో పాటు మరికొందరు వచ్చి కాశీం. మా నాయకుడు పరిటాలశ్రీరామను ప్రెస్‌మీట్‌లో మాట్లాడే వాడివా అంటూ దాడిచేశారు. దీం తోఅక్కడే ఉన్న ప్రజలు అరుపులు వేయగా కొట్టడానికి వచ్చిన వారు పారిపోయారు. తీవ్రంగా గాయపడిన తనను స్థానికులు అనంతపురం ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం అనంతపురంలోని వేర్వేరు వైద్య ఆసుపత్రులకు టిడిపి కార్యకర్త నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అరవింద్ రెడ్డి పై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు. అయితే ఈ ఘర్షణలో అరవింద్ రెడ్డి నుంచి తనకు ఫిర్యాదు లేదని అతను ఫిర్యాదు చేస్తే పరిశీలించి కేసు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు.



## ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని నియంత్రించాలి

### ఏబీవీపీ బాగ్ కన్వీనర్ నిఖిల్ డిమాండ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్** : మండల వ్యాప్తంగా ప్రైవేట్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల నుంచి ఫీజుల రూపంలో దోపిడీకి పాల్పడుతున్నారని మండిపడ్డారు. బుధవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఉరవకొండ బాగ్ కన్వీనర్ నిఖిల్ విలేకరులతో మాట్లాడారు. ఆంగ్ల మాధ్యమం పేరుతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, స్కూల్ బస్సు పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. నిబంధనలను పాటించని ప్రైవేట్ పాఠశాలలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీజుల దోపిడీ ఇలాగే కొనసాగితే ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## విద్యార్థులకు కిట్లు పంపిణీ..



కూడేరు మేజర్ న్యూస్: మండలంలోని పి నారాయణపురం గ్రామంలో బుధవారం రోజున ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవన్న మరియు టీడీపీ సీనియర్ నాయకులు పయ్యావుల శీనప్పన్న ఆదేశాల మేరకు టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుందారపు శ్రీధర్ చౌదరి సూచనలతో గ్రామ సర్పంచ్ హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యామిత్ర కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం ఉచితంగా స్కూల్ బ్యాగ్స్, పుస్తకాలు, షూస్ అందిస్తోందని తెలిపారు. తల్లికి వందనం పథకం అమలుపై విద్యార్థులను అడిగి తెలుసుకు న్నారు. పాఠశాల తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిఐపై యువకుడి ఓవరాక్షన్

### – నువ్వు అడిగితే నేను లైసెన్స్ చూపించాలా, – ఏం చేసుకుంటావో చేసుకో " ఏం పీ..వో, ,, కొ,, అంటూ తీవ్ర స్థాయిలో దూషణ – యువకుడిపై కేసు నమోదు

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని మారుతీ నగర్ లో నివాసముంటున్న మహబూబ్ బాషా కొడుకు యాసిన్ 24 సం.. తన ఫోర్ వీలర్‌లో వెళ్తూ నంది సర్కిల్ వద్ద వస్తూ ఉండగా, అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిఐ వెంకటేశ్వర నాయక్, వాహనాలు తనిఖీలు



చేస్తున్నారు అందులో భాగంగా యాసిన్ వాహనాన్ని ఆపి లైసెన్స్ ఇవ్వాలని తెలియ జేశారు. యాసిన్ ,లైసెన్సును చూపించకపోగా సిఐ వెంకటేశ్వర్ నాయక్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డాడు, చెప్పడానికే జుగుప్స గా ఉన్న , పదజాలంతో అసభ్యంగా సిఐ వెంకటేశ్వర నాయక్ ,పై అనుచితంగా ప్రవర్తించాడు.. సిఐ వెంకటేశ్వర నాయక్ స్థానికంగా ఉన్న రెండవ పట్టణ పోలీసులకు తెలపడంతో విధులు నిర్వహిస్తున్న అధికారిపై ,విధులు ఆటంకం కలిగించిన, చట్టాన్ని నమోదు చేశారు ,రెండవ పట్టణ సిఐ శ్రీకాంత్ యాదవ్ పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నారు.



# చెవిటి మూగ మహిళ మనస్థాపం

**– తాను చనిపోతానని, వీడియో కాల్‌చేసి వెళ్లిపోయిన మహిళ**

**– వెళ్తూ వెళ్తూ మొబైల్ స్విచ్ ఆఫ్ చేసిన మహిళ**

**– టెక్నికల్ సహాయంతో టవర్ లోకేషన్ పెట్టి మహిళను గుర్తించి బంధువులకు అప్పజెప్పిన సీఐ శాంతిలాల్**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని 5 వ రోడ్డుకు చెందిన వడ్డే దాక్షాయని 30.సం. తమ బంధువులు చనిపోవడంతో, దినాలకు వెళ్లేందుకు సిద్ధమవుతుండగా ,ఇంట్లోని వారు వద్దని చెప్పడంతో మనస్థాపం చెందిన దాక్షాయని వీడియో కాల్ చేసి బంధువులకు వీడియో కాల్ లో సైగలు చేసి, తాను చనిపోతానని చెప్పి వెళ్ళిపోయింది వెళ్తూ వెళ్తూ మొబైల్ ఫోన్లో స్విచ్ ఆఫ్ చేసి వెళ్ళిపోయింది

దాక్షాయిని కనపడకపోవడంతో బంధువులు మూడో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు తీసుకున్న మూడో పట్టణ సిఐ శాంతి లాల్.. చెవిటి మూగ మహిళ ఐన దాక్షాయిని మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడంతో రాత్రంతా అనంతపురం నగరం మొత్తం బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు, నిన్నటి దినం మొబైల్ ఫోను ఆన్ చేసిన దాక్షాయిని లొకేషన్ సిఐ కి తెలియడంతో లొకేషన్ ఆధారంగా దాక్షాయిని ని అనంతపురం నగర శివారులోని కళ్యాణ్ దుర్గం రోడ్డులో బంధువుల ఇంటి వద్ద ఉన్నట్లుగా గుర్తించారు సీఐ శాంతి లాల్ దాక్షాయానికి ధైర్యం చెప్పి, ఏ సమస్య వచ్చినా ఫిర్యాదు చేయాలని తమ దగ్గర రెండు పరిష్కారం చేస్తామని దాక్షాయినికి ధైర్యం చెప్పారు. రెవెన్యూ అధికారి సమక్షంలో బంధువుల కు అప్పగించారు. చాకచక్యంగా టెక్నికల్ సహాయంతో దాక్షాయిని ట్రేస్ చేయడంపై ఉన్నతాధికారులు సీఐ శాంతిలాల్ ని అభినందించారు.